

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

**యువగళం జైత్రయాత్ర**

ఇప్పటి వరకు నడిచిన దూరం: **2189.1** కి.మీ.

25-7-2023 నడిచిన దూరం: **11.3** కి.మీ.

**Voice of the leader**

జగన్ ప్రభుత్వానికి ఎక్స్పైరీ డేట్ అయిపోయింది. ఈ విషయాన్ని ప్రజలు గుర్తుంచుకోవాలి. ఎక్స్పైరీ డేట్ అయ్యాక ఏ ముందు వాడాలో కూడా ప్రజలు ఆలోచించుకోవాలి. అలాగే ఎగిరెగిరి పడుతున్న వైఎస్సార్సీపీ నేతల్ని ఎక్కడ పెట్టాలో అక్కడ పెడతాం. వైసీపీ నేతలు ఓడిపోతామనే.. ఫ్రస్ట్రేషన్లో ఉన్నారు. దొంగ ఓట్లు నమోదు చేస్తే ఖబడ్దార్. దౌర్భాగ్యం కలిసొచ్చి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యాడు. - నారా చంద్రబాబునాయుడు

## రాష్ట్రంలో రైతన్నల మరణ ఘోష



### రైతు బతకాలంటే జగన్ పోవాల్సిందే - చంద్రబాబు

నవ్యాంధ్రలో ఎడతెగక సంభవిస్తున్న రైతుల ఆత్మహత్యలు జగన్‌రెడ్డి ప్రభుత్వ అసమర్థ, రైతు వ్యతిరేక విధానాలకు అద్దం పడుతున్నాయని.. వర్తమానంతో పాటు రైతన్నల భవిష్యత్ భయానకంగా మారిందని తెదేపా జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆవేదన వెలిబుచ్చారు.

తెదేపా కేంద్ర కార్యాలయంలో నిన్న జరిగిన పాత్రికేయుల సమావేశంలో జగన్ పాలనలో రైతులు పడుతున్న కష్టాలను గురించి ఆయన వివరంగా మాట్లాడుతూ... రైతుల దీనా వస్థను కళ్లకు కట్టినట్టు వర్ణించారు. తన ప్రభుత్వ వైఖరితో రైతులు పలురకాలుగా నష్టపోతూ, ఆత్మహత్యలకు పాల్పడుతున్నప్పటికీ ఇంతవరకు ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి కనీసం ఒక్క రైతుని కూడా పరామర్శించలేదని చంద్రబాబు ఆక్షేపించారు.

- రైతులు, కౌలురైతుల ఆత్మహత్యల్లో రాష్ట్రం అగ్రస్థానం
- దేశంలోనే అత్యధికంగా మనరైతులపై రుణభారం
- ఏ ఒక్కరైతన్నా ఆనందంగా ఉన్నాడా?
- జగన్ ది రైతుభరోసా కాదు.. దోపిడీ
- అరకొర పంటలబీమా సాయంతో రైతులకు అవమానం
- విలవిల్లాడుతున్న ఒక్కరైతుముఖం కూడా జగన్ చూడలేదు
- సాగును ముంచేసి.. గంజాయిని ప్రధానపంటగా మార్చాడు
- రైతులకు లాభించే పలుకేంద్రపథకాల్ని అమలు చేయలేదు
- త్వరలో సాగును ప్రోత్సహించే విధానాన్ని ప్రకటిస్తాం
- అధికారంలోకి వచ్చాక రద్దయిన పథకాలన్నింటినీ తీసుకొస్తాం

3



## కోడికత్తి కేసులో జగన్‌కు చుక్కెదురు

**కుట్ర కోణాన్ని మరింత లోతుగా చూడాలని పిటిషన్‌ను కొట్టేసిన ఎన్ఐఏ కోర్టు**

**కుట్రకోణం లేదంటూ గతంలోనే ఎన్ఐఏ చార్జిషీట్**

విజయవాడ:కోడికత్తి కేసులో ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి విజయ వాడలోని ఎన్ఐఏ కోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. కోడికత్తి కేసులో కుట్రకోణం పై మరింత లోతుగా తదుపరి దర్యాప్తు చేయాలని జగన్ తరపున దాఖలైన పిటిషన్‌ను ఎన్ఐఏ కోర్టు మంగళవారం కొట్టేసింది. ఈ కేసులో ఎన్ఐఏ ఇప్పటికే చార్జిషీటు దాఖలు చేసింది. ఇందులో కుట్ర కోణం ఏదీ లేదని స్పష్టం చేసింది. అయితే తనపై దాడి వెనుక పెద్దకుట్ర ఉందని జగన్‌మోహన్‌రెడ్డి ఆరోపించారు. దాడి వెనుక అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి పాత్ర ఉందన్నారు.

4

## జగన్‌రెడ్డి పాలనకు ముగింపు త్వరలో...

**ప్రత్యామ్నాయంపై ప్రజలు సరిగా ఆలోచించుకోవాలి: చంద్రబాబు**

రాష్ట్ర ఉన్నత భవిత కోసం ప్రజల సహకారం కావాలి

నా కర్తవ్యం నేను నెరవేరుస్తాను

నేను మాట్లాడేది కేవలం ప్రజల కోసం...

అధికారం కోసం కాదు

తెలుగుజాతి బావుటా

ఎగురవేసింది టీడీపీనే...

దొంగ ఓటర్లూ... ఖబడ్దార్



## మరో 9నెలల్లో జగనోరా వైరస్‌కు వ్యాక్సిన్

- బైక్ మెకానిక్‌లకు శిక్షణా కేంద్రాలు ఏర్పాటుచేస్తాం
- ప్రభుత్వ గుర్తింపు కార్డులు, వైద్యబీమా కల్పిస్తాం
- మెకానిక్‌లతో చిట్ చాట్‌లో యువనేత లోకేష్

5

## దొంగ ఓట్లను గట్టిగా అడ్డుకోండి

- నియోజకవర్గ ఇన్‌ఛార్జులు, బూత్ లెవెల్ ఏజెంట్లకు టీడీపీ అధినేత సూచన
- ఓటర్ జాబితా సవరణ సరిగా జరిగేలా చూడాలని ఆదేశం
- కష్టపడి పనిచేసిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని వెల్లడి

2

## సజ్జలవి బరితెగింపు మాటలు

టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

8



7

## అందరికంటే పెద్ద పెత్తందారు జగనే

మాజీ మంత్రి నక్కా ఆనంద్ బాబు

# రాష్ట్రంలో రైతన్నల మరణ ఘోష

## రైతు బతకాలంటే జగన్ పోవాల్సిందే - చంద్రబాబు

రాష్ట్రవ్యాప్తంగా 27శాతం తక్కువ వర్షపాతం నమోదైనా, ప్రత్యామ్నాయ పంటలు, ఏర్పాట్లపై జగన్‌రెడ్డి ఇంతవరకు ఒక్క సమీక్షకూడా నిర్వహించలేదని,ఇది ముఖ్యమంత్రి నిర్లక్ష్యవైఖరికి నిదర్శనమని చంద్రబాబు తెలిపారు. తాను ముఖ్యమంత్రిగా రైతులకోసం చేపట్టిన పలు పథకాలు, చర్యలని వివరిస్తూ, జగన్ పాలనలో పలుపంటలు వేసే ఏ ఒక్క రైతు ఆనందంగా లేదని.. పంటల వారీగా, ప్రాంతాలవారీగా నేటి రైతన్నల దుస్థితిని చంద్రబాబు వివరించారు.



పల్నాడు, గుంటూరు జిల్లాల్లో మిర్చి రైతులు, గోదావరిజిల్లాల్లో ధాన్యం రైతులు, అనంతపురం జిల్లాలో వేరశనగ, కర్నూలు జిల్లాలో పత్తిరైతు, ఉత్తరాంధ్రలో జీడిరైతు వీరిలో ఒక్కరైనా బాగున్నారా?ఏ ఒక్కరైతు అయినా ఈప్రభుత్వంలో నేను బాగున్నానని, బాగుపడ్డానని చెప్పే స్థితిలో ఉన్నాడా అని చంద్రబాబు నిలదీశారు.

### రాష్ట్రంలో గంజాయే ప్రధానపంట

రాయలసీమను హర్టికల్చర్ హబ్‌గా, కోస్తాను ఆక్వాహబ్‌గా మార్చాలని పనిచేశాను. వాణిజ్యపంటల సాగువిస్తీర్ణం పెరిగేలా చర్యలు తీసుకున్నాము. ఆహారపు అలవాట్ల మార్పుకు తగినట్టు పంటల మార్పిడిని ప్రోత్సహించాము. జగన్మోహన్‌రెడ్డి హయాంలో, ఈ దుర్మార్గుడి పాలనలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగవుతున్నది గంజాయి పంటమాత్రమే అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

రైతుల అవసరాలు, కష్టనష్టాలను దృష్టిలో పెట్టుకొని వారికి అండగా నిలవాల్సిన జగన్‌రెడ్డి ప్రభుత్వం రైతుల పట్ల తన బాధ్యతలను పూర్తిగా విస్మరించి, రైతులను నైరాశ్యంలోకి నెట్టిందని తత్ఫలితంగా అన్నదాతలు సాగంటేనే భయపడుతున్నారని చంద్రబాబు వివరించారు. ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో రాష్ట్రంలో గంజాయి సాగు దినదిన ప్రవర్ధమానమవుతోందని.. ఈ పరిస్థితి జగన్‌రెడ్డి ప్రభుత్వ పూర్తి వైఫల్యానికి నిదర్శ నమన్నారు. జగన్‌రెడ్డి అనాలోచిత, బాధ్యతారాహిత్య చర్యలకు నవ్యాంధ్ర బలయ్యే పరిస్థితి ఎదురైందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు.

### మాటతప్పి, రైతుల్ని మోసం చేసిన జగన్‌రెడ్డి

నాలుగేళ్లలో 3వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. కౌలురైతుల ఆత్మహత్యల్లో దేశంలోనే రాష్ట్రానిది రెండోస్థానమైతే, రైతుల ఆత్మహత్యల్లో దేశంలో మూడోస్థానమని, ఇవన్నీ ప్రమాద ఘంటికలేనన్నారు. ఆత్మహత్య చేసుకున్న ప్రతి రైతు కుటుంబానికి తాను హామీఇచ్చిన రూ.7లక్షల పరిహారం మేరకు 3వేల మందికి రూ.210 కోట్లు ఇవ్వాల్సిఉంటే, కేవలం 672 మంది మాత్రమే చనిపోయినట్టు చూపించి, రూ.47 కోట్లు ఇచ్చి చేతులు దులుపుకున్నాడన్నారు.

రాష్ట్రంలో 93శాతం రైతాంగం అప్పుల పాలైందని సగటున ప్రతిరైతుపై రూ.2,45,554ల అప్పుఉందని,దేశంలోచూస్తే రూ.74 వేలుఉందని,దేశంకంటే రాష్ట్రం 4రెట్ల ఎక్కువ అప్పులు రైతులపై వేసిందని, ఈ అప్పులు తప్ప రైతులకు ఒరగబెట్టింది శూన్యమని, దీనికంతటికీ కారణం ప్రభుత్వం అవలంభిస్తున్న రైతువ్యతిరేక విధానాలే కారణాలని చంద్రబాబు దుయ్యబట్టారు. ధరల స్థిరీకరణ నిధి, ప్రకృతి విపత్తుల సహాయనిధి ఏర్పాటు చేస్తానన్న హామీని కూడా జగన్‌రెడ్డిగాలికి వదిలేశాడని చంద్రబాబు గుర్తు చేశారు.

### రాష్ట్రానికి, రైతాంగానికి జగనే శాపం

రాష్ట్రంలో అభివృద్ధి జరిగి,సాగునీరు పరిశ్రమలు, రోడ్లువస్తే భూముల విలువ పెరుగుతుందని, దానివల్ల వ్యవసాయంలో నష్టపోయినా భూమినిఅమ్ముకొని రైతులు ఒడ్డెక్కేవారని చెప్పిన చంద్రబాబు.. ఒకప్పుడు ఇక్కడ రైతాంగం ఒక ఎకరా అమ్మి హైదరాబాద్‌లో 4,5 ఎకరాలు కొనేవారని అన్నారు. అయితే ఇప్పుడు హైదరాబాద్‌లో ఒకఎకరా అమ్మితే ఇక్కడ వంద ఎకరాలు కొనే పరిస్థితి వచ్చిందని విచారం వ్యక్తం చేశారు. జగన్ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధా నాలు, అధికార వ్యామోహం, దోపిడీ రాష్ట్రానికి శాపంగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు.

ధాన్యానికి గిట్టుబాటుధర బస్తాకు రూ.1530లు ఇవ్వాల్సిఉంటే,రూ.1000లు కూడా ఇచ్చిందిలేదని.. ఆర్.బీ.కే లు(రైతు భరోసా కేంద్రాలు) దోపిడీ కేంద్రాలుగా మారాయని, ధాన్యం రైతులకు సరైన గోతాలు కూడా ఇవ్వలేని ప్రభుత్వం, మద్దతుధర అడిగిన రైతుల్ని వెర్రిపప్పలని మంత్రులతో హేళన చేయించిందని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

### పంటలసాగు, ఆక్వాకల్చర్, హార్టీ కల్చర్ అన్నీ ఢమాల్

తన హయాంలో వ్యవసాయశాఖ రైతులకు ఏ చిన్నసమస్య వచ్చినా వెంటవే స్పందించేదని.. అయితే జగన్‌రెడ్డి ఆ శాఖను మూసే సినట్టున్నాడని, అందువలన మిర్చి,పత్తి, వరి, వేరుశనగ సహా పలు పంటలుపండించే రైతులు, ఆక్వారైతులు, పండ్ల తోటల రైతులు ప్రభుత్వం నుంచి ఎటువంటి అండ లభించక విలవిల్లాడుతున్నారని చంద్రబాబు తెలిపారు. ముఖ్యమంత్రే శ్రద్ధ చూపకపోతే అధికారులు కూడా అదేరీతిలో వ్యవహరిస్తారని, దీని ఫలితంగా అన్నదాతలు తీవ్రంగా నష్ట పోతారని చంద్రబాబు అన్నారు. వివిధ పంటలసాగు రీతి గతంలోనూ, ఇప్పుడు ఎలా ఉందో చంద్రబాబు ఉదాహరణలతో సహా వివరించారు.

ఇదే రీతిలో.. ఉన్నత న్యాయస్థానాల్లో తానెంతో పోరాడి అమరావతిలో పేదలకు ఇళ్ల ఇస్తున్నానని పచ్చిఅబద్ధాలు చెప్పాడని..రాజధానికోసం స్వచ్ఛందంగా భూములిచ్చిన వేలాది రైతులకు వెన్నుపోటు పొడిచి, రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిన ఘనుడు జగన్‌రెడ్డి అని చంద్రబాబువ్యాఖ్యానించారు.

రైతన్నలు తరచుగా ప్రకృతి విపత్తుల బారినపడి భారీగా నష్టపోతూ అప్పులబారిన పడతారని, ఆ సమయాల్లో వారికి అండగా ఉండి ఉపశమనం కలిగించడానికి నష్ట పరిహారం చెల్లించడం రాష్ట్రప్రభుత్వాల కనీస బాధ్యతని, ఈ విషయంలో కూడా జగన్ రెడ్డి రైతులకు తీరని అన్యాయం చేస్తున్నాడని చంద్రబాబు వాపోయారు. పంటల బీమా పథకాన్ని జగన్‌రెడ్డి గందరగోళం చేయడంతో ఈ పథకం ఒక ప్రహసనంగా మారిందని దీని పర్యవసానంగా ఇటీవల పంటలు నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.30 నుండి రూ.130వరకు పరిహారం అందించి... రైతులను అవమానించిన ఘనుదు జగన్‌రెడ్డి అని చంద్రబాబు ఎద్దేవాచేశారు. తమ హయాంలో వివిధ పంటలకు రైతులకు అందించిన నష్టపరిహార వివరాలను ఆయన తెలియచేశారు.

ముఖ్యమంత్రి జగన్‌రెడ్డికి ఏ విషయంలోనూ ఏ మాత్రం ముందుచూపులేదని.. అన్నీ పక్క చూపులేనని.. దాని పర్యవసానంగా హార్టీకల్చరల్ హబ్‌గా మారాల్సిన రాయలసీమ, పూర్తిగా నష్టపోయిందని.. అదే విధంగా ఇతర ప్రాంతాల్లో ఆయిల్ పామ్ సాగు కూడా దెబ్బతిన్నదని చంద్రబాబు తెలిపారు. రైతులకు, వినియోగదారులకు కూడా ఉపకరించే రీతిలో తాను ప్రవేశపెట్టిన రైతుబజార్లు, మొబైల్ రైతు బజార్లను జగన్‌రెడ్డి గాలికి వదిలేశాలడని, దాంతో అందరూ ఇబ్బంది పడుతున్నారంటూ.. నేడు విపరీతంగా పెరిగి పోయిన టమాటా ధరకు జగన్‌రెడ్డికి ముందు చూపులేక పోవడమే కారణమన్నారు. నష్టపోయినప్పుడు ప్రభుత్వం అండగా ఉంటుందన్న భరోసా ఉంటే,రైతులు టమాటో వంటి పంటలసాగు చేపడతారని ఆయన చెప్పారు.

**ముఖ్యమంత్రికి ముందుచూపు లేదు.. అన్నీ దొంగచూపులు అడ్డదారులే**

### జగన్ బడాయిలు...

అధికారంలోకి వచ్చాక ప్రతిరైతుకు సాలీనా రూ.12,500లు ఇస్తామని హామీ ఇచ్చిన జగన్‌రెడ్డి,ప్రస్తుతం రూ.7,500లు మాత్రమే ఇస్తూ..కేంద్రం ప్రతిఏటా ఇస్తున్న రూ.6వేలను కూడా తానే ఇస్తున్నట్టు బిల్డప్ ఇచ్చుకుంటున్నాడని బాబు ఎద్దేవా చేశారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రైతులకు ఒకే సారి రూ.50,000ల సాయంఅందిస్తే, జగన్‌రెడ్డి ఐదేళ్లలో 15వాయిదాల్లో రూ.37,500లు మాత్రమే ఇస్తున్నాడని..ఎవరు రైతుల పక్షపాతి అని చంద్రబాబు ప్రశ్నించారు.

### టీడీపీ సాగులో 11 పర్సంట్ వృద్ధిరేటు సాధిస్తే.. మీరేం సాధించారు?

తమ హయాంలో వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్ ప్రవేశపెట్టి 5.81 శాతం కేటాయింపులతో ఐదేళ్లపాటు 11 శాతం పురోగతి సాధించిన ఏకైక రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిస్తే, జగన్ హయాంలో అదిపూర్తిగా రివర్స్ అయిందని.. బడ్జెట్ కేటాయింపులను జగన్‌రెడ్డి గణనీయంగా తగ్గించారని చంద్రబాబు దుయ్యబట్టారు. రూ.64వేల కోట్ల ఖర్చుతో, 32 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణతో పాటు, 7లక్షల ఎకరాలకు కొత్తగా నీరు ఇవ్వడంతో పాటు, పలు సాగు ప్రోత్సాహక చర్యలు చేపడితే జగన్‌రెడ్డి సాగునీటి రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశాడని.. పోలవరమే దీనికి సజీవ ఉదాహరణ అని చంద్రబాబు ఆవేదన వ్యక్తంచేశారు. కేవలం అప్పుల కోసం వ్యవసాయ మోటార్లకు మీటర్లు అంటూ జగన్‌రెడ్డి రైతుల మెడలకు ఉరితాళ్లు బిగిస్తున్నాడని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

రైతులకోసం కేంద్ర నిధులతో అమలు చేసే పలుపథకాలను తమవంతువాటా ఇవ్వలేక, వాటిని అమలు పరచకుండా జగన్‌రెడ్డి ప్రభుత్వం రైతాంగానికి తీవ్ర నష్టం కలిగించిందని, అదేవిధంగా పంటల బీమా పథకాన్ని నానా గందరగోళంగా మార్చారని చంద్రబాబు చెప్పారు.

### వెంటిలేటర్‌పై ఉన్న రైతుని బతికించుకుంటాం

జగన్ దెబ్బకు విలవిల్లాడుతున్న రైతన్నకు అండగా నిలిచేందుకు తెదేపా మినీ మేనిఫెస్టోలో 'అన్నదాత' పథకాన్ని ప్రకటించామని, దీనికింద ప్రతిరైతుకి ఏటా రూ.20 వేలు అందిస్తామని చంద్రబాబు పునరుద్ఘాటించారు.తెదేపా హయాంలో రైతుల ప్రయోజనం కోసం అమలుచేసిన పలుపథకాలను జగన్‌రెడ్డి నిర్దాక్షిణ్యంగా రద్దుచేశాడని, అధికారంలోకి వచ్చిన వెంటనే వాటిని పునరుద్ధరిస్తామని చంద్రబాబు హామీఇచ్చారు. రైతులు, కౌలురైతులు, రైతుకూలీల ప్రయోజనాలకు రక్షణగా ఉండే నూతనవ్యవసాయ విధానాన్నికూడా త్వరలో ప్రకటిస్తామన్నారు.

అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ అడుగడుగునా రైతన్నలను మోసంచేస్తూ,వారి బ్రతుకులను చిందరవందర చేసిన జగన్‌రెడ్డికి ముఖ్యమంత్రిగా కొనసాగే నైతిక హక్కులేదని చంద్రబాబు స్పష్టంచేశారు. పలువిధాలుగా రైతాంగాన్ని ఇబ్బందిపెట్టిన జగన్‌రెడ్డిని కర్షకులు క్షమించే పరిస్థితిలేదని ఆయన నొక్కి చెప్పారు.పూర్తి అసత్యాలతో కాలం వెళ్లబుచ్చుతున్న జగన్‌రెడ్డి వ్యవసాయరంగంపై శ్వేత పత్రాన్ని ప్రకటించి, వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలని, వాటిపై బహిరంగ చర్చకు రావాలన్నారు. రాష్ట్రంలో రైతుల మరణ ఘోషకు కారణమైన ముఖ్యమంత్రి అధికారం నుంచి తప్పుకుంటేనే రైతన్న బతుకుతాడని చంద్రబాబు తేల్చి చెప్పారు.

మైనారిటీల సంక్షేమానికి ఇచ్చిన హామీలు ఏమయ్యాయి పులివెందుల పులకేశి ?

175 99%హామీల అమలు అంటే ఇదేనా?




ముస్లిం మైనారిటీలు

- వక్ఫ్ బోర్డ్, ముస్లిం మైనారిటీలకు సంబంధించిన స్థిర-చర ఆస్తులను రీసర్వే చేయించి పూర్తిస్థాయిలో శాశ్వత ప్రాతిపదికన వాటిని పరిరక్షిస్తూ, స్థిర ఆస్తులను డిజిటలైజ్ చేయించి, ఆయా వర్గాల ప్రజల అభివృద్ధికి ఉపయోగపడే విధంగా ప్రత్యేక ప్రణాళికను ఏర్పాటు చేస్తాం.

నేడు

వక్ఫ్ భూములకు రక్షణ లేదు... వైసీపీ నేతల చేతుల్లోకి వక్ఫ్ భూములు రీసర్వే పేపర్లకే పరిమితం.

మైనారిటీల వ్యతిరేకి జగన్‌రెడ్డి... ప్రశ్నిస్తే నిర్బంధాలు, చిత్రహింసలే

చైతన్యరథం

# జగన్‌రెడ్డి పాలనకు ముగింపు త్వరలో...

## ప్రత్యామ్నాయంపై ప్రజలు సరిగా ఆలోచించుకోవాలి: చంద్రబాబు

- రాష్ట్ర ఉన్నత భవిత కోసం ప్రజల సహకారం కావాలి
- నా కర్తవ్యం నేను నేరవేరుస్తాను
- నేను మాట్లాడేది కేవలం ప్రజల కోసం... అధికారం కోసం కాదు
- తెలుగుజాతి బావుటా ఎగురవేసింది టీడీపీనే...
- దొంగ ఓటర్లూ... ఖబడ్దార్

మందుల వాడకంలో ప్రజలు ఎంత జాగ్రత్తగా ఉంటారో రాష్ట్ర పాలనాధికారాన్ని అప్పచెప్పేటప్పుడు కూడా అంతే జాగ్రత్తగా వ్యవహరించాలని టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ప్రజలకు సూచించారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం నాడు జరిగిన పాత్రికేయుల సమావేశంలో రాష్ట్రంలో నెలకొన్న రైతుల దైన్య స్థితిని వివరించిన అనంతరం ప్రజా స్వామ్యంలో ప్రజల పాత్ర గురించి కుప్తంగా వివరించారు.

ప్రజల వాడే ముందుల కాలపరిమితి (ఎక్స్ పైరీ డేట్) చెల్లినప్పుడు... ఆ మందు పనిచేసిందా... లేదా? అని ఆలోచించుకుని తగిన నిర్ణయం తీసుకుంటారని, అదేవిధంగా ఎన్నికలు వచ్చినప్పుడు ప్రజలు తగు విధంగా లోతుగా ఆలోచించాలని చంద్రబాబు కోరారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో జగన్ పాలనలో నెలకొన్న దుస్థితిని కూడా వివరించారు. దేశంలోనే మన రాష్ట్ర రైతాంగం పరిస్థితి అత్యంత అధ్వానంగా తయారైన వైనాన్ని వివరించి, రాజధాని అమరావతి విషయాన్ని కూడా చివరలో ప్రస్తావించారు.

అమరావతి ప్రజా రాజధానిగా నవ్యాంధ్ర ప్రజలతో పాటు దేశ, విదేశాల్లో కూడా గుర్తించబడితే దానిని తానే సామాజిక రాజధానిగా మార్చానని ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి సోమవారం వెంకటాయపాలెం సభలో మాట్లాడటం విడ్డూరంగా ఉందని చంద్రబాబు అన్నారు. పాఠశాల విద్యార్థులు రాష్ట్రాల, దేశ, విదేశాల రాజధానుల గురించి తెలుసుకుంటారని... అయితే దురదృష్టవశాత్తు నవ్యాంధ్ర రాజధాని ఏది అని అడిగితే జవాబు చెప్పలేని దారుణ పరిస్థితిని జగన్‌రెడ్డి సృష్టించాడని దుయ్యబట్టారు.

నవ్యాంధ్ర శీఘ్ర, ఉన్నత ప్రగతికి దారులు వేసే రాజధాని అమరావతి కోసం ఆ ప్రాంత రైతులు స్వచ్ఛందంగా భూములు ఇచ్చి త్యాగాలు చేస్తే ఆ రైతులపైనే జగన్ రెడ్డి కక్షతో వ్యవహరించడాని... వారిపై పలు కేసులు పెట్టాడని, దళితులపైనే దళిత అత్యాచార వ్యతిరేక చట్టం కింద కేసులు పెట్టిన ఘనుడు జగన్ రెడ్డి అని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. త్యాగాలు చేసిన రైతులకు కూడా కులాలు, మతాలు అంటగట్టే నీచానికి దిగజారిన జగన్ రెడ్డి... అమరావతిపై అసత్యాలు వల్లేవేస్తున్నారని ఆయన తీవ్రంగా ఖండించారు.



తన మాటలు, చేతలు అన్ని ప్రజలకు, రాష్ట్రానికి ఉన్నత భవిష్యత్తు కల్పించడానికేనని... ఈ మేరకు తన కర్తవ్యాన్ని తాను చిత్తశుద్ధితో నేరవేరుస్తానని... రాష్ట్రంలో నెలకొన్న అంధకారాన్ని తొలగించడానికి ప్రజల సహాయం కావాలని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

జగన్‌రెడ్డి పాలనకు ముగింపు దగ్గరలోనే ఉందని, ఆయన ఓడిపోవడం తథ్యమని... అయినా ముఖ్యమంత్రి, ఆయన అనుచర గణం మిడిసిపడుతున్నా రని, దొంగ ఓట్లతో అధికారంలోకి రావాలని నానా ప్రయాశపడుతున్నారని, తనను నిరంతరం దూషించడానికి దిగజారుతున్నా రని, ఓటమి భయంతో వారంతా నైరాశ్యంలో ఉన్నారని చంద్రబాబు అన్నారు. మంచి చెడు తెలియని వైసీపీ వారిని ఎలా ఎదుర్కోవాలో తనకు, టీడీపీ కార్యకర్తలకు బాగా తెలుసునని వైసీపీ వారిని ఎక్కడ ఉంచాలో అక్కడే ఉంచుతామని చంద్రబాబు స్పష్టం చేశారు.

దేశ, విదేశాల్లో తెలుగుజాతి ఖ్యాతిని విస్తరించింది తెలుగుదేశం పార్టీనే అని, విధ్వంసమైన నవ్యాంధ్రను పున:నిర్మించే సత్తా టీడీపీకే ఉందని చంద్రబాబు నొక్కి చెప్పారు. రాష్ట్రం ఉమ్మడిగా ఉన్నప్పుడు, రాష్ట్ర విభజన అనంతరం టీడీపీ ప్రభుత్వాలు చేపట్టిన పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు గమనించారని... వాటిని వివరంగా ప్రతిసారి చెప్పవల్సిన అవసరం లేదని, తన ప్రయత్న లక్ష్యాలను పూర్తిగా అర్థం చేసుకుని ప్రజలు సరైన విధంగా వ్యవహరించాలని సూచించారు.

మరొకసారి తప్పు జరిగితే నవ్యాంధ్ర భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని ప్రజలు గుర్తించాలని కోరారు.

ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో భారీగా ఓట్ల అక్రమాలకు అధికార పార్టీ పాల్పడటాన్ని ప్రస్తావిస్తూ... దొంగ ఓట్లను చేరుస్తున్న వారు, దొంగ ఓట్లు వేయడానికి ప్రయత్నించే వారిని చంద్రబాబు తీవ్రంగా హెచ్చరించారు.

## కోడికత్తి కేసులో జగన్‌కు చుక్కెదురు

(మొదటి పేజీ తరువాయి)

తనపై దాడి చేసిన శ్రీనివాస్ విశాఖ విమానాశ్రయం క్యాంటీన్‌లో పని చేస్తున్నాడని, ఆ క్యాంటీన్ యజమానిది, అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబుది ఒకే కులమని అసంబద్ధ వాదన లేవదీశారు. చంద్రబాబు ప్రోద్బలంతో, క్యాంటీన్ యజమాని మద్దతు తోనే తనపై శ్రీనివాస్ కోడి కత్తితో దాడి చేశారని ఆరోపించారు. అయితే ఈ దాడిలో ఎలాంటి కుట్ర కోణం లేదంటూ ఎన్ఐఏ చార్జిషీట్ దాఖలు చేయటంతో, మరింత లోతుగా దర్యాప్తు జరపాలని జగన్ పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్‌ను కోర్టు కొట్టేసింది. కాగా ఈ కేసులో విచారణకు స్వయంగా రాలేనని, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరుకు అనుమతి ఇవ్వాలని జగన్ దాఖలు చేసిన మరో పిటిషన్‌పై విచారణను కోర్టు ఆగస్టు ఒకటికి వాయిదా వేసింది. కోడి కత్తి కేసులో నిందితుడు శ్రీనివాస్ బెయిల్ పిటిషన్‌ను కూడా ఆగస్టు ఒకటికి వాయిదా వేసినట్లు న్యాయమూర్తి తెలిపారు. నిందితుడు శ్రీనివాస్ ప్రస్తుతం రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో ఉన్నారని, విజయవాడలోని ఎన్ఐఏ కోర్టులో రెగ్యులర్ విచారణకు హాజరు కావటం ఇబ్బందిగా ఉందని శ్రీనివాస్ తరపు న్యాయవాది.. న్యాయమూర్తి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఆగస్టు 1న విచారణ జరుపుతామని న్యాయమూర్తి చెప్పారు. 2018 అక్టోబర్ నెలలో విశాఖపట్నం ఎయిర్ పోర్టులో నాటి ప్రతిపక్షనేత జగన్‌పై కోడి కత్తితో దాడి జరిగింది. అప్పుడు ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారిన విషయం తెలిసిందే.

# పోలింగ్ స్టేషన్లు ఓటర్లకు అందుబాటులో ఉండాలి

**● కేంద్ర ఎన్నికల సంఘం నియమావళి ● తమ బూత్ ఏజెంట్లకు పంపిన తెదేపా**

స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఎన్నికల్లో పాల్గొనే ఓటర్ల శాతాన్ని పెంచడానికి కేంద్ర ఎన్నికల సంఘం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరంతరం ప్రయత్నిస్తున్నాయి. అయితే లోక్ సభకు జరిగిన గత ఎన్నికల్లో ఓటింగ్ శాతం 67శాతానికి చేరుకోగా శాసన సభ ఎన్నికల్లో ఇది కొంచెం ఎక్కువగా ఉంటోంది. అయినా.. ఇది ఇంకా పెరగాలనేది సర్వత్రా అభిప్రాయం.

ఎక్కువ మంది ఓటర్లు ఎన్నికల్లో పాల్గొనాలంటే పోలింగ్ బూత్, ఒకటి కంటే ఎక్కువ బూత్ లతో కూడిన పోలింగ్ స్టేషన్ అందుబాటులో ఉండాలి. అక్కడ కనీస వసతులతో పాటుబూత్, పోలింగ్ స్టేషన్లకు చేరుకోవడం సులభంగా ఉండాలి. నిర్ణీత సమయంలో ఓటింగ్ పూర్తవడానికి ప్రతిబూత్‌కు గరిష్ట పరిమితితో ఓట్లు కేటాయించబడతాయి.

ఈ దిశలో కేంద్ర ఎన్నికల సంఘం నిర్దిష్టమైన ప్రమాణాలను నిర్దేశించింది. రాష్ట్రం లో ఆగస్ట్ 22 నుంచి సెప్టెంబర్ 29వరకు పోలింగ్ స్టేషన్ల క్రమ బద్ధీకరణ జరుగుతుంది. ఎంతో ప్రాధాన్యత కలిగిన ఈ ప్రక్రియ ఆ ప్రమాణాల మేరకు జరిగే విధంగా చూడటానికి తెలుగుదేశం పార్టీ తమ బూత్ లెవల్ ఏజెంట్లకు కేంద్ర ఎన్నికల సంఘం నిర్ధారించిన ప్రమాణాలను పంపింది.




**ఈ విషయంలో కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు :**

1. పోలింగ్ స్టేషన్లు అన్నింటినీ సందర్శించి రాజకీయ పార్టీలతో సమా వేశం నిర్వహించి ఎన్నికల సంఘం వారు కొత్త పోలింగ్ స్టేషన్లకు సంబంధి ంచి ప్రతిపాదనలు పంపుతారు.
2. బూత్ లెవెల్ ఆఫీసరు తనకు కేటాయించిన పోలింగ్ స్టేషన్‌ను సంద ర్శించి దాని అడ్రసు వివరములు, ఫో టోలు అప్‌లోడ్ చేయాలి(గరుడ యాప్)
3. బూత్‌ను నెలకొల్పే ప్రదేశంలో ఎన్నికల కమిషన్ మార్గదర్శక సూత్రాల మేరకు కనీస సౌకర్యాలు ఉన్నాయని నిర్ధారించుకోవాలి. దీని కొరకు జిల్లా ఎలక్టోరల్ అధికారి /జిల్లా కలెక్టర్ ఒక అధికారిని ప్రత్యేకంగా నియమించాలి.
4. ఒక్కో బూత్ లో 1500 ఓట్లే ఉండాలి. అంతకు మించి ఉంటే, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కొత్త ప్రతిపాదనలు పంపాలి. 17.10.2023న డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా ప్రకటించే నాటికి ఇది పూర్తి చేయాలి.
5. కొత్త పోలింగ్ స్టేషన్ ప్రతిపాదనలను ఎన్నికల కమిషన్‌కు పంపే ముందు భౌతికంగా వాటిని సందర్శించి వాటి వివరాలు ERO - NET Dashboardలో ఉంచాలి.
6. ఒక కుటుంబంలోని అందరు ఓటర్లు ఒకే బూత్‌కు కేటాయించబడే విధంగా, వారి EPIC నంబర్లు వరుసక్రమంలో ఉండే విధంగా చూడాలి. వారి ఇరుగు పొరుగు వారు కూడా అదే పరిధిలో ఉండాలి.
7. పోలింగ్ బూత్‌లు పక్కా ప్రభుత్వ భవనాల్లోనే ఉండాలి.
   200 మీటర్ల దూరం వరకు రాజకీయ పార్టీల కార్యాలయాలు ఉండకూడదు.
   మతపరమైన ప్రదేశాలు, పోలీస్ స్టేషన్లు, ఆసుపత్రులు కూడా సమీపంలో ఉండకూడదు.

**కొత్త పోలింగ్ స్టేషన్లను ప్రతిపాదించే ముందు పాటించవలసిన నియమాలు:**

- ఒక కుటుంబంలోని ఓటర్లు ఒకే సెక్షను/విభాగం లో ఉండాలి.
- ఒక భవనలో నివసించే (అపార్ట్ మెంట్) వారు అందరూ ఒకే విభాగం/ ఒకే బూత్‌లో ఉండాలి.
- సాధ్యమైనంత వరకు ఒక వీధిలోని వారందరూ ఒకే విభాగం/ బూత్‌కు కేటాయించబడాలి.
- ఎవరూ 2 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరం ప్రయాణించవలసిన అవసరం ఉండకూడదు.
- ఒక బూత్ జాబితాలోని విభాగం - ఒకే నంబరు కలిగి ఉండాలి.

*ఉదాహరణకు: విభాగం - 17, పోలింగ్ బూత్ - 17.*

# మరో 9నెలల్లో జగనోరా వైరస్‌కు వ్యాక్సిన్





సంతనూతలపాడు: జగన్ అసమర్థ పాలన, కోవిడ్ దెబ్బకి ఆదాయాలు తగ్గి టూ వీలర్ అమ్మ కాలు తగ్గాయి. దేశంలోనే అత్యధికంగా పెట్రోల్, డీజిల్ ధరలు ఏపిలో ఉన్నాయి. కరోనా కంటే ముందు జగరోనా వైరస్ వచ్చింది. మరో 9నెలల్లో జగరోనా వైరస్‌కి వ్యాక్సిన్ వస్తుందని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. సంతనూతలపాడులో బైక్ మెకానిక్‌లతో యువనేత లోకేష్ చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడు తూ నేను బైక్ మెకానిక్స్‌తో సమావేశం ఏర్పాటు చేసుకుంటున్నా అని తెలిసి బైక్ మెకానిక్స్‌ని కూడా షాపులు మూసేయాలని వైసిపి నాయకులు బెదిరించారు. పాదయాత్రలో బైక్ మెకానిక్స్ ఎంతో మంది నన్ను కలిసి బాధలు చెప్పుకున్నారు. బైక్ మెకానిక్స్ కూడా జగన్ బాధితులే.

### కొత్త టెక్నాలజీకి అనుగుణంగా శిక్షణ

నేడు అనేక కొత్త టెక్నాలజీలు వస్తున్నాయి. బీస్ 5,బిఎస్ 6,ఎలక్ట్రిక్ వాహనాలు వస్తున్నాయి. దానికి అనుగుణంగా బైక్ మెకానిక్స్‌కి శిక్షణ ఉచితంగా ప్రభుత్వాలు అందించాలి. టిడిపి అధికారం లోకి వచ్చిన వెంటనే జిల్లా లేదా పార్లమెంట్‌ని యూనిట్‌గా తీసుకొని బైక్ రిపేర్ శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేస్తాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అధునాతన పనిముట్లు అందిస్తాం. మెకానిక్ షెడ్లు ఏర్పాటు చేసుకోవడానికి కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాలు అందిస్తాం. టిడిపి అధికా రంలోకి వచ్చిన వెంటనే బైక్ మెకానిక్స్‌ని గుర్తి స్తాం. బైక్ మెకానిక్స్‌కి ప్రభుత్వ గుర్తింపు కార్డులు అందజేస్తాం. వైద్య సాయం, చంద్రన్న బీమా బైక్ మెకానిక్స్‌కి అమలు చేస్తాం.

### నేను చిన్నప్పుడే కారు తయారుచేశా!

నేను చిన్నప్పుడు కార్‌కూడా తయారు చేసాను. నాకు ఒక మెకానిక్ ఫ్రండ్ ఉంటే అతని దగ్గర బైక్ ఇంజిన్ తీసుకొని ఇద్దరు ప్రయాణం చేసేలా కారు తయారుచేసాను. అదిఇప్పటికి నాదగ్గర ఉంది. చిన్నప్పుడు చెయ్యాల్సిన సరదా పనులు అన్ని చేశాను. కాలేజీకి బంక్ కొట్టి సినిమాకి వెళ్లి ఇంట్లో దొరికిపోయిన సందర్భాలు ఉన్నాయి. అమ్మ కొట్టి న సందర్భాలు కూడా ఉన్నాయి. బైక్ నడపడం నాకు ఇష్టం. ఎన్నో సార్లు బైక్ రిపేర్ వచ్చినప్పుడు మెకానిక్ దగ్గరకి రిపేర్ కి తీసుకువెళ్ళాను.

### పేదరికంలేని సమాజమే లక్ష్యం

పేదరికం లేని రాష్ట్రం టిడిపి లక్ష్యం. స్వయం ఉపాధికి పెద్ద పీటవేస్తాం. ఏ ఊరు వెళ్ళినా ముం దు కనపడేది మెకానిక్ షెడ్లే. మారుతున్న టెక్నాల జీకి అనుగుణంగా బైక్ మెకానిక్స్‌కి నైపుణ్య శిక్షణ ఇస్తాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే బైక్ మెకానిక్స్ ఆదాయం పెంచేలా చర్యలు తీసుకుంటాం. బైక్ మెకానిక్స్ సంక్షేమానికి ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేసే అంశంపై పార్టీ పెద్దల తో మాట్లాడి నిర్ణయం తీసుకుంటాం. కొన్ని లక్షల మంది ఆధారపడిన బైక్ మెకానిక్ రంగాన్ని టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆదుకుంటాం.

### నైపుణ్య శిక్షణ ఇవ్వాలి: మోటారు మెకానిక్‌లు

లోకేష్‌కు మోటారు బైక్ మెకానిక్‌లు తమ సమస్యలు విన్నవించుకున్నారు. ఎస్ 5, బిఎస్ 6 ఇంజిన్లు వస్తున్నాయి. వాటిని రిపేర్ చెయ్యడం మాకు తెలియడం లేదు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మాకు నైపుణ్య శిక్షణ ఇవ్వాలి.

నూతన టెక్నాలజీకి తగ్గట్టుగా మాకు అధునాతన పనిముట్లు అందించాలి. మెకానిక్ షెడ్లు ఏర్పాటు చేసు కోవడానికి సబ్సిడీ రుణాలు అందించాలి. రాష్ట్ర వ్యాప్తంగా 8లక్షల మంది ఈ రంగంపై ఆధారపడి ఉన్నాం. మాకు ప్రభుత్వం నుండి కనీసం గుర్తింపుకార్డు ఇవ్వడంలేదు. సంక్షేమ కార్యక్రమాలు అమలుచెయ్యడం లేదు. టిడిపి హయాంలో భవన నిర్మాణ కార్మికులను ఎలా అయితే అదుకున్నారో అలా బైక్ మెకానిక్స్‌ని కూడా ఆదుకోవాలి. బైక్‌మెకానిక్స్‌కి కార్పొరేషన్ లేదా సొసైటీ ఏర్పాటు చెయ్యాలి.



## మంచినీరు అందక ఇబ్బందులు:

### సంతనూతలపాడు గ్రామస్తులు

సంతనూతలపాడు గ్రామస్తులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. టీడీపీ హయాంలో సంతనూతలపాడు, పరిసర 4గ్రామాలకు నీరు ఇచ్చే ప్రాజెక్టుకు రూ.5.70కోట్లు మంజూరు చేశారు. టెండర్లు పిలిచి,పనులు మొదలు పెట్టారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటి కి ఓహెచ్‌ఆర్ ట్యాంకులు రెండు మొదలు పెట్టి సగం పనులు పూర్తిచేశారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ పనులన్నీ నిలిపేశారు. సురక్షిత మంచినీరు అందక ప్రజలు అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్నారు. మీరు అధికారంలోకి వచ్చాక మా గ్రామ సమస్యలను పరిష్కరించాలి.

#### సమస్యలు శాశ్వతంగా పరిష్కరిస్తాం

జగన్ చేతగానిపాలన రాష్ట్రప్రజలకు శాపంగా మారింది.ప్రజల దాహార్తి తీర్చేం దుకు కేంద్రం నిధులిచ్చినా రాష్ట్రవాటా చెల్లించలేక పథకాన్ని మూలనపడిన అసమర్థుడు జగన్మోహన్‌రెడ్డి.2021 నుంచి జల్ జీవన్ మిషన్‌ను ఏపి వినియోగించుకోలేద ని పార్లమెంటు సాక్షిగా కేంద్రమంత్రి చెప్ప దం దివాలాకోరు పాలనకు అద్దం పడుతోంది. జలజీవన్ మిషన్ పథకం అమలులో బీహార్ కంటే ఏపీని వెనుక నిలబెట్టిన ఘనత జగన్‌దే. మేం అధికారంలోకి వచ్చాక సంత నూతల పాడులో నిలిచిపోయిన మంచినీటి ప్రాజెక్టు పనులను పూర్తిచేస్తాం. ఇంటింటికీ కుళాయి అంద జేసి తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తాం.

## సురక్షిత నీరు సరఫరా చేయాలి:

### మంగమూరు గ్రామస్తులు

సంతనూతలపాడు నియోజకవర్గం మంగమూరు గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా గ్రామంలో 5వేల జనాభా నివాసం ఉంటున్నాం. గ్రామంలో గ్రౌండ్ వాటర్ సౌకర్యం లేదు. పంచాయితీ నీటి సరఫరా పైనే ఆధారపడ్డాం.మాకు సరఫరా చేసే నీటిని ఫిల్టర్ చేయకుండా ఇస్తున్నారు. దీనివల్ల నిత్యం అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నాం. మీరు అధికారంలోకి వచ్చాక గ్రామంలోని అన్ని ప్రాంతాలకు సురక్షిత నీటిని అందించాలి. ఎస్సీ కాలనీకి నీటి సరఫరాను పునరుద్ధరించాలి. ఒంగోలు నుండి మంగమూరు రోడ్డులోని నల్లవాగుపై బ్రిడ్జి ఏర్పాటు చేయాలి.మంగమూరు నుండి చంద్రపాలెం వెళ్లే ఆర్‌అండ్‌బి రోడ్డులో 10వ కిలోమీటర్ వద్దనున్న సాగర్ కాలువపై తారురోడ్డు నిర్మించాలి.ఈ మార్గంలో బస్సు సౌకర్యం ఏర్పాటు చేస్తే ప్రజలకు రాకపోకలకు సమస్య తొలగిపోతుంది. మీరు అధికా రంలోకి వచ్చాక మా గ్రామ సమస్యలను పరిష్కరించాలి.

#### ఇంటింటికీ కుళాయి ఏర్పాటు చేస్తాం

జగన్మోహన్ రెడ్డి దివాలాకోరు పాలనలో గ్రామీణ ప్రాంత ప్రజలకు శుభ్రమైన నీరు అందించే పరిస్థితి లేదు.పంచాయితీలకు చెందిన రూ.9వేల కోట్ల నిధులను దారిమళ్లించ డంతో కనీసం బ్లీచింగ్ పౌడర్ చల్లడానికి కూడా నిధుల్లేని దుస్థితి నెలకొంది. గత టిడిపి ప్రభుత్వ హయాంలో ఎన్టీఆర్ సుజల పథకం ద్వారా స్వచ్ఛమైన తాగునీరు అందించాం.మేం అధికారంలోకి వచ్చాక వాటర్ గ్రిడ్ ద్వారా ఇంటింటికీ కుళాయి అందజేసి సురక్షితమైన తాగునీరు అందిస్తాం.నల్లవాగుపై బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం.సాగర్ కాలువపై తారురోడ్డు నిర్మించి,రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడతాం.

## ఎన్.ఎస్.పి కాలువ ద్వారా నీరు అందించాలి: ఎండ్లూరు గ్రామస్తులు

సంతనూతలపాడు నియోజకవర్గం ఎండ్లూరు గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.మా గ్రామంలో 5వేల జనాభా నివాసం ఉంటున్నాం.గ్రామంలోని చెరువు క్రింద 600 ఎకరాల ఆయకట్టు ఉంది.ఈ చెరువు పూర్తిగా వర్షాధారంపై ఆధారపడి ఉంది. వర్షాలు పడని సమయంలో పంటపొలాల్లో పిచ్చిమొక్కలు మొలుస్తున్నాయి.మా గ్రామంలో సాగు, తాగు నీటికి చెరువునీరే ఆధారంగా ఉంది.మీరు అధికారంలోకి వచ్చాక మా గ్రామ చెరువుకు ఎన్.ఎస్.పి కాలువ ద్వారా నీరు అందించాలి.మా గ్రామంలోని జామాయిల్, సుబాబుల్ రైతులు గిట్టుబాటు ధర లభించక నష్టపోతున్నారు.

గ్రామంలోని ఎస్సీ, ఎస్టీలకు ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇవ్వడం లేదు.పంట పొలాలకు డొంకరోడ్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మీరు అధికారంలోకి వచ్చాక మా గ్రామ సమస్యలను పరిష్కరించాలి.

#### రైతుల ఇబ్బందులు తీరుస్తాం

జగన్మోహన్ రెడ్డి పాలనలో గ్రామీణ ప్రాంతాల్లో చిన్ననీటి వనరులను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. ప్రజలకు తాగు, సాగు నీరు అందించడంలో వైసీపీ ప్రభుత్వం విఫల మైంది.గత టిడిపి ప్రభుత్వ హయాంలో చిన్ననీటి వనరుల అభివృద్ధి రూ.18,265 కోట్లు ఖర్చుచేశాం.మళ్లీ టిడిపి అధికారంలోకి వచ్చాక సాగర్ కాల్వల ఆధునీకరణ చేపట్టి, గొలుసుకట్టు చెరువులకు నీరు అందజేస్తాం.

సుబాబుల్ రైతులకు గిట్టు బాటు ధర కల్పించేందుకు చర్యలు తీసుకుంటాం. అర్హత ఉన్న ప్రతి పేదవాడికి ఇళ్ల స్థలాలతో పాటు పక్కా ఇళ్లు నిర్మించి ఇస్తాం.పంట పొలాలకు వెళ్లే పుంతరోడ్ల నిర్మించి రైతుల ఇబ్బందులను తొలగిస్తాం.





## పాలఫ్యాక్టరీ వెనక్కి తేవాలి: పేర్నమిట్ట గ్రామస్తులు

సంతనూతలపాడు నియోజకవర్గం పేర్నమిట్ట గ్రామస్తులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా ప్రాంతంలో 200 ఎకరాల్లో ఎన్టీఆర్, చంద్రబాబు చేతులు మీదుగా పాలఫ్యాక్టరీ పెట్టారు. ఈ ఫ్యాక్టరీలో ప్రత్యక్షంగా 500మంది ఉపాధి పొందేవారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఈ ఫ్యాక్టరీని అమూల్ కంపెనీకి కట్టబెట్టారు. పాల కంపెనీపై ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆధారపడ్డ వెయ్యి కుటుంబాల జీవ నోపాధి పై దెబ్బకొట్టారు. మీరు అధికారంలోకి ఈ ఫ్యాక్టరీని వెనక్కి తీసుకొచ్చి మా ప్రాంతం ప్రజలను ఆదుకో వాలి. పీర్లమాన్యం ప్రాంతంలోని వెయ్యి ముస్లిం కుటుంబాలకు శాశ్వత ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలి.

#### ఒంగోలు డెయిరీ, పాలపాడి ఫ్యాక్టరీలను పునఃప్రారంభిస్తాం

జగన్మోహన్‌రెడ్డి స్వార్థప్రయోజనాల కోసం వేలాది పాడిరైతులు, కార్మికులకు ప్రయోజనాలను ఫణంగా పెట్టి వేలకోట్ల ఆస్తులున్న ఒంగో లు ఫ్యాక్టరీని అమూల్‌కు కట్టబెట్టారు.కొత్తగా ఉపాధి అవకాశాలు పెంచాల్సిన ప్రభుత్వం ఉన్న ఉపాధి మార్గాలను దెబ్బతీయడం దారుణం. జగన్ బుల్డోజర్ పాలన కారణంగా రాష్ట్రంలోని పెట్టుబడులు పొరుగు రాష్ట్రాలకు పారిపోతున్నాయి. టీడీపీ పాలన లో 40వేల పరిశ్రమలు ద్వారా 6లక్షల మం దికి ఉద్యోగాలు కల్పించాం. టిడిపి అధికారం లోకి వచ్చిన వెంటనే ఒంగోలు డైరీ, పాలపాడి ఫ్యాక్టరీలను పునఃప్రారం భిస్తాం. ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇళ్లస్థలాలతో పాటు ఇల్లునిర్మించి ఇస్తాం. పీర్లమాన్యంలో దీర్ఘకాలంగా నివసిస్తున్న ముస్లిములకు శాశ్వత ఇళ్ల పట్టాలకు చర్యలు తీసుకుంటాం.

# సంతనూతలపాడులో ఉత్సాహంగా యువగళం























**సంతనూతలపాడు:** సంతనూతలపాడు నియోజకవర్గంలో 165వరోజు యువగళం పాదయాత్ర ఉత్సాహంగా సాగింది. సంతనూతలపాడు శివారు విడిది కేంద్రం నుంచి ప్రారంభమైన పాదయాత్రకు దారిపొడవునా వివిధ వర్గాల ప్రజలనుంచి అపూర్వ స్పందన లభించింది. సంతనూతలపాడులో పెద్దఎత్తున మహిళలు యువనేతకు హారతులతో నీరాజనాలు పడుతూ స్వాగతించారు. బైక్ మెకానిక్ లతో సమావేశమైన యువనేత వారి సాధకబాధకాలు తెలుసుకున్నారు. వివిధ వర్గాల ప్రజలు యువనేతకు తమ కష్టాలు చెప్పుకోగా, మరో ఏడాదిలో రాబోయే చంద్రన్న ప్రభుత్వం అందరి కష్టాలు తీరుస్తుందని భరోసా ఇస్తూ ముందుకు సాగారు. సంతనూతలపాడు నుంచి ప్రారంభమైన పాదయాత్ర... ఎండ్లూరు, పేర్నమిట్ట మీదుగా ఒంగోలు శివారు పాలకేంద్రం విడిది కేంద్రానికి చేరుకుంది. 165వరోజు యవనేత లోకేష్ 11.3 కి.మీ. పాదయాత్ర చేశారు. ఇప్పటివరకు యువగళం పాదయాత్ర 2189.1 కి.మీ. మేర పూర్తయింది. బుధవారం ఒంగోలు మంగమూరు రోడ్డులో నిర్వహించే బహిరంగసభలో యువనేత లోకేష్ ప్రసంగించనున్నారు. 27వతేదీన ఒంగోలు రవిప్రియ ఫంక్షన్ హాలు ఎదుట ప్రాంగణంలో జయహో బిసి కార్యక్రమం నిర్వహిస్తారు.



# వివేకా హత్యకేసులో సీబీఐ జగన్ దంపతులను విచారించాలి

సునీతారెడ్డితో సీబీఐ ఏఎస్పీ రాంసింగ్ కుమ్మక్కై ఈ కేసులో తనను, తన తండ్రిని ఇరికించారని సీబీఐ డైరెక్టర్ సూద్‌కు ఎంపీ అవినాశ్ రెడ్డి లేఖ రాశారు. వివేకా కుమార్తె సునీతారెడ్డి భర్త నర్రెడ్డి రాజశేఖర్‌రెడ్డి ఆస్తిని కాపాడుకోవడానికి హత్య చేయించారని, భర్తను కాపాడుకోవడానికి సునీత తన కుటుంబాన్ని టార్గెట్ చేశారని అవినాశ్‌రెడ్డి ఈ లేఖలో తెలిపారు. తాను అమాయకుడినని, తనకు వివేకా హత్యతో ఎటువంటి సంబంధం లేదంటూ 96పేజీల లేఖను సీబీఐకి రాశారు.

సీబీఐ ఏఎస్పీకి సునీతారెడ్డితో కుమ్మక్కు అవ్వాల్సిన అవసరం ఏమొచ్చింది? ఈ అధికారి మన రాష్ట్రానికి చెందిన వ్యక్తి కాదు. ఇక్కడి వ్యక్తులతో అతనికి గతంలో పరిచయం కూడా లేదు. అటువంటిది సునీతాతో కుమ్మక్కు అవ్వాల్సిన అవసరం ఆయనకు ఏముంది?. ఒకవేళ సునీత భర్తే హత్య చేసి వుంటే వారే ఈ హత్యపై నిష్పాక్షిక దర్యాప్తు కోసం తీవ్ర స్థాయిలో పోరాటం ఎందుకు చేస్తారు? తామే హత్య చేసి ఆ హత్యపై దర్యాప్తును ఎవరైనా కోరతారా? సీబీఐ పక్షపాతంతో దర్యాప్తు జరిపి తన కుటుంబాన్ని ఇరికించారని అవినాశ్‌రెడ్డి వాపోతున్నారు. సీబీఐకి ఇటువంటి చరిత్ర ఉన్నట్లుగా గతంలో లేదు. రాజకీయ ఒత్తిడులకు తలొగ్గి కేసులపై ఉదాసీనత ప్రదర్శించిన సందర్భాలు ఉన్నాయి కానీ అమాయకులను కేసులలో ఇరికించినట్లు ఎప్పుడూ వినలేదు.

జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత బాబాయి హత్య కేసును పట్టించుకోకుండా రెండేళ్ల పాటు మూలన పడేస్తే తన తండ్రి హత్య గురించి దర్యాప్తు చేయాలని సునీత జగన్‌ను ఎన్నిసార్లు కోరినా పట్టించుకోకపోవడంతో ఆమె సీబీఐ దర్యాప్తు కోసం హైకోర్టును, అక్కడి నుంచి సుప్రీంకోర్టు దాకా వెళ్లి సీబీఐ దర్యాప్తుకు అనుమతి తెచ్చారు. అవినాశ్‌రెడ్డి చెబుతున్నట్లుగా సునీత భర్తే ఈ హత్య చేస్తే రెండు సంవత్సరాల పాటు మీరు అధికారంలో ఉండి సునీత భర్తను ఎందుకు అరెస్టు చేయలేదు?. కనీసం ఒక్కరినైనా ఈకేసులో ఎందుకు అరెస్టు చేయలేదు? జగన్ కుటుంబ సభ్యుల ప్రమేయం నిజంగా లేకపోతే ఈ కేసు దర్యాప్తును ఎందుకు ముందుకు సాగనీయలేదు.

వివేకా హత్య జరిగిన రోజు ఉదయం 5.30గంటలకు బాత్రూమ్‌లో వివేకా మృత దేహం రక్తపు మడుగులో పడి ఉన్నదని, బెడ్రూ మ్‌లో కూడా చాలా రక్తమున్నదని అవినాశ్‌రెడ్డి ఫోన్ చేసి తనకు చెప్పారని జగన్‌కు ఈ విషయం చెప్పాలని కోరారని ఓఎస్డీ కృష్ణమో హన్‌రెడ్డి సీబీఐకి ఇచ్చిన వాంగ్మూలంలో తెలి పారు. అదేవిధంగా మేనిఫెస్టో కమిటీ సమావే శంలో ఉన్న తమకు జగన్ ఇంటిపైకి వెళ్లి వచ్చి తన బాబాయి వివేకా చనిపోయారని చెప్పినట్లు అజయ్ కల్లం, ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు సైతం సీబీఐకి తెలిపారు. వివేకా రక్తపు మడుగులో పడి ఉన్నారని సమాచారం వచ్చినప్పుడు అది హత్యేనని చిన్న పిల్లవాడికి సైతం అర్థమవు తుంది. అటువంటిది తన బాబాయిని ఎవరో హత్య చేశారని చెప్పకుండా చనిపోయారంటూ సాధారణ మరణంగా జగన్ ఎందుకు కల్లం, ఉమ్మారెడ్డికి చెప్పారు?. అదేవిధంగా జగన్‌కు చెందిన సాక్షి ఛానల్‌లో వివేకా గుండెపోటుతో చనిపోయారంటూ ఎందుకు ప్రచారం చేశారు?. ఎవరైనా గుండెపోటుతో మరణిస్తే రక్తపు మడు గులో పడి ఉంటారా? సమాధానం చెప్పాలి.

ఒక అబద్ధం ఆడినవారు దానిని నిజం చేయడానికి మరో 100 అబద్ధాలు ఆడతారనే దానికి సాక్ష్యంగా వివేకా హత్యకేసును జగన్ అంత:పురంలో రచించి ఈ నేరాన్ని ఇతరులపై రుద్దడానికి చిత్రవిచిత్రమైన మలుపులు తిప్పారు. మొదట గుండెపోటుతో చనిపోయాడని ప్రచారం చేసి తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు ఆయన ను చంపించాడని సాక్షి మీడియాలో ప్రచారం చేశారు. తర్వాత వివేకా రెండో భార్య కుమారు డు ఆస్తుల కోసం చంపాడని మరో ప్రచారం చేశారు. చివరగా వివేకా అల్లుడే ఆస్తుల కోసం చంపాడని చిత్రవిచిత్ర కథనాలను సాక్షి మీడి యాలో వండి వడ్డించారు. దీనిని బట్టే అవినాశ్ రెడ్డి మురా అల్లుతున్న రోజుకో కథనం అబద్ధమ ని స్పష్టంగా తెలిసిపోతోంది. ఈ హత్యపై సీబీఐ దర్యాప్తును వ్యతిరేకిస్తూ జగన్ ప్రభుత్వం కోర్టులో అఫిడవిట్ దాఖలు చేసినప్పుడే ఈ హత్యలో జగన్ కుటుంబ సభ్యుల ప్రమేయం ఉన్నదని ప్రజలందరికీ అర్థమైంది.

చంద్రబాబే తన బాబాయిని హత్య చేయించాడంటూ ఎన్నికల ప్రచారంలో ఊరూ వాడా గగ్గోలు పెట్టిన జగన్ ఈరోజున ఈ హత్య గురించి ఎందుకు మాట్లాడటం లేదు?. ఒక ముఖ్యమంత్రిగా లేదా తన పినతండ్రి హత్య గురించి ప్రజలకు నిజానిజాలు చెప్పాల్సిన బాధ్యత ఆయనకు లేదా? హత్యలో తన కుటుంబ సభ్యుల ప్రమేయం లేకపోతే మీడియా ముందుకు వచ్చి రాష్ట్రం మొత్తం సంచలనం కలిగించిన ఈ కేసు గురించి జగన్ ఒక్కసారైనా ఎందుకు మాట్లాడటం లేదు?. వివేకా హత్య జరిగిన రోజున అప్పటి ముఖ్యమంత్రి చంద్ర బాబు దీనిపై మీడియా ఎదుట మాట్లాడారు. మీరు ఏతప్పు చేయకపోతే ముఖ్యమంత్రిగా మీరెందుకు ఈ కేసుపై మాట్లాడటం లేదు. మీడియా ముందుకు వస్తే ఎక్కడ దొరికిపోతాననే భయంతో మీ స్వంత మీడియాలో అబద్ధపు కథనాలను రోజుకొకటి చొప్పున వండి వారుస్తున్నారు.

రక్తపు మడుగులో వివేకా పడి ఉన్నా, జరిగింది హత్య అని తెలిసినా వివేకా గుండె పోటుతో చనిపోయారని సాక్షి మీడియాలో అబద్ధపు ప్రచారం చేసినందుకు ఆ మీడియా ఛైర్మన్‌గా ఉన్న భారతిని, తన బాబాయిది సాధారణ మరణమే అంటూ అజయ్ కల్లంకు, ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లుకు చెప్పినందుకు, చంద్రబాబే తన బాబాయిని చంపాడంటూ అబద్ధపు ప్రచారం ఎందుకు చేయవలసి వచ్చిం దనే దానిపై సీబీఐ వీరిద్దరిని ప్రాసిక్యూషన్ చేయాలి. సీబీఐయే వీరిద్దరి ప్రవర్తన అనుమా నాస్పదంగా ఉన్నట్లు తన ఛార్జిషీట్‌లో ప్రస్తా వించినందుకు తన నిష్పాక్షికతను బయట పెట్టుకోవాలంటే జగన్ దంపతులను విచారిం చాలి, నిజానిజాలను రాబట్టాలి.

మీరెన్ని మసిపూసి మారేడుకాయ చేసే కథనాలు అల్లినా ప్రజలకు అంత:పుర కుట్రలో భాగంగా ఈ హత్య జరిగిందనే విషయం తెలిసిపోయింది. రాజకీయ పలుకుబడితో, అధికారం అండతో, పెద్దల ఆశీస్సులతో ఈ కేసుల నుంచి అవినాశ్ అండ్ కో తప్పించు కోవచ్చు. ప్రజలు అన్నిటినీ గమనిస్తున్నారు. సాక్షి పత్రిక ఒక్కటే రాష్ట్రంలో లేదు. ప్రజలను ఎల్లకాలం మోసం చేయలేరు. నిజం నిప్పు లాంటిది. అది ఎప్పటికైనా బయటకు రాక మానదు. మీరు చేస్తున్న ఘోరమైన నేరాలకు ప్రజా కోర్టులో శిక్ష తప్పదు.

---

### నెల్లూరు రూరల్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్‌గా

## కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి

**- ఉత్తర్వులు జారీ చేసిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు**

నెల్లూరు (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఇన్‌ఛార్జిగా కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని పార్టీ నియమించింది. ఈ మేరకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజారపు అచ్చెన్నాయుడు మంగళవారం ఓ ప్రకటనలో విడుదల చేశారు. తమ పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు శ్రీధర్ రెడ్డిని ఇన్‌ఛార్జ్‌గా నియమించినట్లు తెలిపారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్రను నెల్లూరు రూరల్‌లో కోటంరెడ్డి ఆధ్వర్యంలో అట్టహాసంగా.. కనీవినీ ఎరుగని రీతిలో నిర్వహించారు. నెల్లూరు రూరల్‌లో తెలుగుదేశంపార్టీ బలోపేతమే లక్ష్యంగా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఈ మేరకు ఆదేశాలు ఇవ్వడంతో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ మేరకు కోటంరెడ్డి కూడా తన ఫేస్ బుక్ ద్వారా పోస్ట్ చేశారు.



---

### మూర్ఖత్వపు చర్యల వల్ల

## అమాయకమైన పేదలు బలైపోతున్నారు

**- అమాయకుడినంటూ పేదరికపు హాస్యాన్ని జగన్ బాగా రక్తికట్టిస్తున్నారు**

**- ట్విట్టర్ వేదికగా జగన్ ప్రభుత్వంపై సెటైర్లు వేసిన గంటా శ్రీనివాసరావు**



విశాఖ (చైతన్యరథం): ఏపీ సీఎం జగన్‌పై మాజీ మంత్రి, టీడీపీ నేత గంటా శ్రీనివాసరావు మండిపడ్డారు. రైతుల ప్రాథమిక హక్కులను కాలరాశారని, రాజధాని నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతీ సమావేశంలో తాను అమాయకుడినంటూ పేదరికపు హాస్యాన్ని బాగా రక్తికట్టిస్తున్నారంటూ సెటైర్లు వేశారు. ఈ మేరకు ఆయన ట్విట్టర్ వేదికగా జగన్ ప్రభుత్వ తీరును ఎండగట్టారు. "అమరావతిలో పేదలకు ఇళ్ల స్థలాల విషయంలో కోర్టు తుది ఉత్తర్వులు వెల్లడించకుండానే ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఒక బాధ్యతాయుతమైన ముఖ్యమంత్రి పదవిలో ఉండి నిరుపేదల జీవితాలతో ఆడుకోవడమే ఇది. ఒకవేళ రేపు తుది తీర్పు మీకు వ్యతిరేకంగా వస్తే ఆ సెంటు భూమిలో ఇంటి నిర్మాణానికి ఖర్చు చేసిన ప్రజాధనానికి ఎవరు బాధ్యత వహిస్తారు?" అని గంటా నిలదీశారు. మీ మూర్ఖత్వపు చర్యల వల్ల ఇళ్లు కట్టుకున్న అమాయకమైన పేదలు నిలువునా బలైపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. నాలుగున్నరేళ్లుగా నిద్రపోయి ఇప్పుడు ఆగమేఘాల మీద, అది కూడా తుది తీర్పు వెలువడక ముందే పట్టాలు పంపిణీ, శంకుస్థాపనలు చెయ్యాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. "రైతుల ప్రాథమిక హక్కులను కాలరాస్తూ రాజధాని నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేసి.. పేదల సంక్షేమం ముసుగులో అమరావతి మాస్టర్ ప్లాన్‌ను ధ్వంసం చేస్తున్నారు. ఇప్పుడు రాజధానిలో పేదలకు ఇళ్ల నిర్మాణం పేరుతో అమరావతిని నాశనం చేసేందుకే ఇలాంటి ఎత్తులు వేస్తూ నాటకాలు ఆడుతున్నారు" అని మండిపడ్డారు. "స్వార్థపూరిత రాజకీయ జిత్తులకు అమాయకమైన నిరుపేదలను బలిచేస్తూ.. 'నేను పేదల పక్షాన పోరాడుతున్నాను, రాష్ట్రంలో పేదలకు పెట్టుబడిదారులకు మధ్య వర్గపోరు నడుస్తోంది' అంటూ దేశంలో అత్యంత సంపన్న ముఖ్యమంత్రిగా వెలుగొందుతున్న మీరు చెప్పడం ఈతరానికి అతి పెద్ద పొలిటికల్ జోక్ జగన్ గారు!" అని సెటైర్లు వేశారు. "ప్రతి మీటింగ్‌లో ప్రతిసారి నిరుపేదని, నాకు అంగబలం లేదు, నాకు ఆర్థిక బలం లేదు, నాకు మీడియా బలం లేదు, నాకు మోసం చేయడం తెలియదు, నాకు నక్కజిత్తులు తెలియవు, నేను ఒక అమాయకుడిననే పేదరికపు హాస్యాన్ని బాగా రక్తికట్టిస్తున్నారు. 2019లో "ఒక్క అవకాశం" మాయలో పడి కోలుకోలేని అతి పెద్ద తప్పు చేశారనేది జనం తెలుసుకున్నారు. విముక్తి కోసం అదే ప్రజలు ఎప్పుడు ఎప్పుడా అని 2024 కోసం ఎదురు చూస్తున్నారు" అని గంటా శ్రీనివాసరావు ట్వీట్ చేశారు.

---

## రానున్న ఎన్నికల్లో ప్రతి ఓటు కీలకమే

**- బీఎల్ ఏలు అప్రమత్తంగా ఉండాలి : కురుగొండ్ల రామకృష్ణ**



వెంకటగిరి (చైతన్యరథం): దొంగ ఓట్ల గుర్తింపు, ఇష్టానురీతిలో ఓట్ల తొలగింపులు, డోర్ నెంబర్ లేకుండా భారీగా ఓట్ల నమోదు తదితర అంశాల పట్ల బీఎల్ ఏలు అప్రమత్తంగా ఉండాలని వెంకటగిరి మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ సూచించారు. మంగళవారం వెంకటగిరి టౌన్‌లోని పార్టీ కార్యాలయం నందు వెంకటగిరి పట్టణ మరియు వెంకటగిరి రూరల్ మండల బూత్ స్థాయి ఏజెంట్లకు, బూత్ కన్వీనర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కురుగొండ్ల రామకృష్ణ మాట్లాడుతూ వెంకటగిరి పట్టణ, రూరల్ మండల పరిధిలో ప్రతి బూత్ స్థాయిలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. ప్రస్తుతం గ్రామాలలో సమగ్ర సర్వే కార్యక్రమం శుక్రవారం నుండి ప్రారంభమైందని ఈ కార్యక్రమం ఆగస్టు 21 వరకు జరుగుతుందన్నారు. ఓటర్ల జాబితాలో తప్పులు, దొంగ ఓట్ల నమోదును గుర్తించి అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. ఒకవేళ బిఎల్వోలు స్పందించకపోతే, ఏదైనా అక్రమాలకు పాల్పడుతున్నారని తెలిసినా తమ దృష్టికి తీసుకురావాలన్నారు.

---

## చాలా చోట్ల మొదలుకాని ఓటర్ల జాబితా సవరణ

**- చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ అశోక్ బాబు లేఖ -**

అమరావతి (చైతన్యరథం): ఓటర్ల జాబితా సవరణ నాలుగో రోజైన మంగళవారం కూడా కొందరు జిల్లా అధికారులు ఈ కార్యక్రమంపై ఆసక్తి చూపడం లేదని టీడీపీ ఎమ్మెల్సీ అశోక్ బాబు తెలిపారు. రాష్ట్రంలోని అనేక నియోజకవర్గాలలో ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం ఇంకా మొదలే కాలేదన్నారు. ఈ విధంగా అయితే ఎన్నికల సంఘం చెప్పిన ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం సక్రమంగా సాగదని ఆందోళన వ్యక్తం చేశారు. కొన్ని చోట్ల బూత్ లెవెల్ ఆఫీసర్లకు శిక్షణ కూడా ఇవ్వలేదన్నారు.

సంబంధిత అధికారుపై చర్యలు తీసుకోవాలంటూ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి, శ్రీకాకుళం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, అనంతపూర్ జిల్లాల కలెక్టర్లకు అశోక్ బాబు మంగళవారం లేఖ రాశారు.

### మహాశక్తి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించిన మాజీమంత్రి గొల్లపల్లి



సఖినేటిపల్లి (చైతన్యరథం): మహాశక్తి కార్యక్రమాన్ని మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు ఘనంగా ప్రారంభించారు. ఉదయం 9.30 కు అంతర్వేది శ్రీ లక్ష్మినర్సింహస్వామి వారి ఆలయంలో నియోజకవర్గ మహిళలతో పూజలు నిర్వహించి వేదపండితులచే మంత్ర ఉపదేశం చేయించి గుమ్మడికాయ, కొబ్బరికాయలు కొట్టించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ పరిశీలకులు చిటికెల రామ్మోహనరావు, రాజోలు నియోజకవర్గ తెలుగు మహిళా నాయకురాళ్లు, నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం మహిళలు మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావుతో కలసి ఇంటి ఇంటికి తిరుగుతూ మహాశక్తి కరపత్రాలను పంచారు.

### మహిళా సాధికారత ఎలా ఉంటుందో చాటి చెప్పిన ఘనుడు చంద్రబాబే

**- జోరు వానలో మహిళా మహాశక్తి ప్రచార కార్యక్రమం**



తిరువూరు (చైతన్యరథం): ప్రపంచంలోనే మొట్టమొదటి సారిగా డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి మహిళా సాధికారిక ఎలా ఉంటుందో చాటి చెప్పిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడుకే దక్కుతుందని విస్సన్న పేట మండల అధ్యక్షులు మట్టా వేణుగోపాలరావు అన్నారు. మట్టా మహిళలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి, మహిళ సంతోషంగా ఉంటేనే కుటుంబ సంతోషంగా ఉంటుందని తద్వారా గ్రామం, మండలం, జిల్లా, రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తాయని తలంచి 2024లో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళలకు అందించే సంక్షేమ పథకాల కార్యక్రమం 'మహాశక్తి' అని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరువూరు నియోజకవర్గ పరిధిలోని తెలుగు మహిళలు జోరు వానను సైతం లెక్కచేయకుండా విస్సన్నపేట మండలం తాత కుంట్ల గ్రామంలో ఇంటింటికి వెళ్లి మహాశక్తి పథకాలను వివరిస్తూ కర పత్రాలను పంచడం జరిగినది. ఈ కార్యక్రమంలో విస్సన్నపేట మండల అధ్యక్షులు మట్టా వేణుగోపాలరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు మేడా రాజశేఖర్ ,నాదెళ్ల నాగమణి , బలమూరు నాగ పద్మ, కొలికపోగు రామకోటమ్మ, ధరావతు సంగీత, బందారుపల్లి వెంకటలక్ష్మి, రాయల నాగరాణి, అనుమోలు పద్మావతి, దొంతు హైమావతి, భూక్యరాణి, కోలేటి రంగా రావు, దమ్మాలపాటి సాంబశివరావు, దమ్మాలపాటి మురళి, శ్రీనివాస రావు, సోమరాజు, నాదెళ్ల సత్యనారాయణ , టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

### మదనపల్లెలో మహాశక్తి చైతన్యరథయాత్ర

**- ఇంటింటికి వెళ్లి కరప్రతాలు పంపిణీ చేసిన మహిళలు**



మదనపల్లె (చైతన్యరథం): మహిళలను బలోపేతం చేసే దిశగా టీడీపీ సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా మహాశక్తి పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని మదనపల్లె టీడీపీ మహిళా నేతలు పేర్కొన్నారు. మంగళవారం నియోజకవర్గం మదనపల్లె పట్టణం 2వ వార్డు నందు మహాశక్తి చైతన్య రథయాత్ర నిర్వహించి ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. మహాశక్తి పథకాలు ఏవిధంగా ఉపయోగకరంగా ఉంటాయో తెలియజేస్తూ ప్రచారం నిర్వహించారు. మినీ మేనిఫెస్టోలోని అంశాలను అందులోను ముఖ్యంగా మహిళ లకు ప్రాముఖ్యత నిస్తూ ప్రవేశపెట్టిన ఆడబిడ్డ నిధి, తల్లికి వందనం, దీపం, ఉచిత బస్సు, పూర్ టు రిచ్, ఇంటింటికి మంచి నీరు, బీసీలకు రక్షణ చట్టం, అన్నదాత పథకం వంటి ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ మహిళలను చైతన్య పరిచారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జోల పాలెం భవాని ప్రసాద్, ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి వెంకట రమణరెడ్డి, నాయి బ్రాహ్మణ సాధికార సమితి సోషల్ మీడియా అధ్యక్షులు ప్రభాకర్, రాజంపేట పార్లమెంట్ మహిళ ప్రధాన కార్యదర్శి విజయమ్మ, మాజీ కౌన్సిలర్లు పులి మహాలక్ష్మి, రాధమ్మ, ఉషారాణి, మైథిలి, ప్రమీల, మదనపల్లి నియోజకవర్గ ఐటీడిపి అధ్యక్షులు కాశీ శ్రీరామ్‌వాల్మీకి తదితరులు పాల్గొన్నారు.

# జగన్ నుంచి రాష్ట్రాన్ని కాపాడుకుందాం

**- కట్టుబడివారిపాలెంలో భవిష్యత్తుకు గ్యారెంటీ ప్రచారంలో పాల్గొన్న ప్రత్తిపాటి**



చిలకలూరిపేట (చైతన్యరథం): సమర్థత లేని జగన్ పాలన వల్ల రాష్ట్రం అథోగతి పాలైందని.. రానున్న ఎన్నికల్లో వైసీపీని ఇంటికి సాగనంపి జగన్ నుంచి రాష్ట్రాన్ని కాపాడుకుందామని మాజీ మంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు పిలుపునిచ్చారు. అవినీతి నియంత జగన్ పాలన నుంచి విముక్తి కల్పించాలని ప్రజలు భగవంతుడిని కోరుతున్నారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. చిలకలూరిపేట మండలం కట్టుబడి వారిపాలెంలో నిర్వహించిన టీడీపీ భవిష్యత్తుకు గ్యారెంటీ ప్రచార కార్యక్రమంలో ప్రత్తిపాటి పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకొని ప్రజలకు భరోసా కల్పించారు. టీడీపీ మినీ మేనిఫెస్టోలోని పథకాలను ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వర్షంలోనే ప్రత్తిపాటి ప్రచారం నిర్వహించారు. మహిళా సాధికారత టీడీపీతోనే సాధ్యమని, మహాశక్తి పథకాల ద్వారా మహిళలకు పూర్తిస్థాయి ఆర్థిక భరోసా లభిస్తుందని అన్నారు. చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి, ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ ఉంటుందని ప్రత్తిపాటి పేర్కొన్నారు.

వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందని ప్రత్తి పాటి అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా అవినీతి, అరాచకం రాజ్యమేలు తోందన్నారు. టీడీపీ అధి ,కారంలో ఉన్నప్పుడు ప్రతి గ్రామానికి సకల వసతులు కల్పించి ఆదర్శంగా తీర్చిదిద్దామని, అన్ని వర్గాల ప్రజలకు సముచిత న్యాయం చేశామన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు పూర్తయినా ఏ ఒక్కచోట కూడా అభివృద్ధి పనులు చేపట్ట లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ పతనం ఖాయమని, ప్రభుత్వ మార్పు కోసం రాష్ట్ర ప్రజలంతా ఎదురు చూస్తున్నారని ప్రత్తిపాటి వ్యాఖ్యానించారు.

# టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి

**- వర్ల కుమార్ రాజా సమక్షంలో పార్టీలో చేరిన 50 కుటుంబాలు**



పామర్రు (చైతన్యరథం): రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, ప్రజలు ఆర్థికంగా సామాజికంగా పురోభివృద్ధి సాధించాలన్నా తెలుగుదేశం పార్టీతోనే సాకారమవుతుందని పామర్రు నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. ఈ మేరకు ఉమ్మడి కృష్ణా జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి చింతపల్లి వెంకటేశ్వరరావు, ఇసుక క్వారీ ముఠా నాయకులు బదుగు మదనమోహన్ 50 కుటుంబాల తో కలిసి తెలుగుదేశం పార్టీలో చేరారు. నాలుగు సంవత్సరాలుగా జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రం నాశన మైపోయిందని, నిత్యావసరాల నుండి పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ వంటి అన్ని ధరలు పెంచి బతుకు భారంగా మార్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

పన్నులు, ఛార్జీల పెంపుతో రోజువారీ కూలి పనులు చేసుకునే వారిని రోడ్డుపాలైయ్యారని, ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చి ఒక్కరోజు బతకడానికి ప్రజలు నానా అవస్థలు పడే పరిస్థితి కల్పించారని వర్ల కుమార్ రాజా దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో తోట్లవల్లూ రు మండలపార్టీ అధ్యక్షులు వీరపనేని శివ రాం, మండలపార్టీ కార్యదర్శి లుక్కా రేణుక రావు, చెన్ను పాటి శ్రీధర్, తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

### వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించిన కాగిత



పెడన (చైతన్యరథం): గత వారం రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు నీట మునిగిన పంట పొలాలను టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కాగిత కృష్ణ ప్రసాద్ పరిశీలించారు. మంగళవారం నందిగామ పెనుమల్లి పుల్లపాడు ప్రాంతాల్లో మునిగి పోయిన పంటపొలాలను పరిశీలించిన ఆయన... మురుగు నీరు డ్రైన్‌ల పనులను ప్రభుత్వం సకాలంలో చేపట్టకపోవడంతో వర్షాకాలంలో పొలాల్లో పడిన నీరు నిలిచి పోయి రైతులు ఇబ్బందులు పడుతున్నార ని అన్నారు. సంబంధిత శాఖ అధికా రులు వెంటనే తగిన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ పర్యటనలో టీడీపీ నేతలు వెంకట నగేష్, మండల టీడీపీ అధ్యక్షులు శలపాటి వీరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

### పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**- శ్రేణులకు దేవగుడి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి పిలుపు**



జమ్మలమడుగు (చైతన్యరథం): వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని టీడీపీ శ్రేణులకు బూపేష్ రెడ్డి సూచించారు. మంగళవారం ఎర్రగుంట్ల మండలం రూరల్, అర్బన్ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్లు, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జ్‌లతో ఇంటిగ్రేట్ శిక్షణ కార్యక్రమం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ...సమిష్టి కృషితో పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు.

ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలన్నారు. పోల్ మేనేజ్మెంట్, పార్టీ బలోపేతానికి తీసు కోవాల్సిన అంశాలపై ప్రధానంగా చర్చిం చారు. నియోజకవర్గం లో ఓటర్ నమోదు, జాబితా సవరణ పట్ల అప్రమ త్తంగా ఉం డాలని కోరారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణ రెడ్డి, చదిపి రాళ్ళ జయరాం రెడ్డిగ, రాష్ట్ర నాయకులు సీఎం. సురేష్ నాయుడు, ఎర్రగుంట్ల మండలం రూరల్, అర్బన్ క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జులు, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా నారా రోహిత్ పుట్టినరోజు వేడుకలు

**- పలుచోట్ల అన్నదానం, పేదలకు పండ్లు, దుప్పట్లు పంపిణీ**

**- అనాథాశ్రమాల్లో పిల్లలతో కలిసి కేక్ కట్ చేసిన అభిమానులు**





గుంటూరు / విజయవాడ (చైతన్యరథం): ప్రముఖ సినీ నటుడు నారా రోహిత్ పుట్టిన రోజు వేడుకలు గుంటూరు, విజయవాడలో ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. పలు అనాథాశ్రమాల్లో పిల్లల తో కలిసి కేక్‌కట్ చేశారు. దేవాలయాలు, చర్చిలు, మసీదుల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రముఖ ప్రసిద్ధి చెందిన ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేపట్టి అన్నదానం నిర్వహించారు. పలు చోట్ల పేదలకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. నారా రోహిత్ ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరిన్ని జరుపు కోవాలని, నటుడిగా మరిన్ని శిఖరాలను అధిరోహిం చాలని ఆకాంక్షించారు. నారా రోహిత్ అభిమాన సంఘం నాయకులు తాడికొండ సాయికృష్ణ మాట్లాడుతూ ... నారా రోహిత్ నిండు ఆయురా రోగ్యాలతో ఉండాలని, ఇలాగే మరెంతో కాలం సినీ, ప్రజాసేవలో ఉంటూ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చాలని ఆకాంక్షించారు. ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో ఉం డాలని, నారా రోహిత్ లక్ష్యసాధనకి భగవంతుడు అపరిమిత శక్తి సామర్థ్యాలు ప్రసాదించాలని కోరుకు న్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కంచర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ .. నారా రోహిత్ నిత్యం బడుగు, బలహీన వర్గాల పక్షాన ఉంటూ.. వారి కష్టాలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్తూ.. ప్రజానీకానికి తామున్నామంటూ ధైర్యం ఇస్తున్న నారా రోహిత్ నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో, ఆయురా రోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు.

పేదలు, బీసీ, మైనార్టీలపై
## జగన్‌రెడ్డికి చిత్తశుద్ధి లేదు

- 14వ డివిజన్లో భవిష్యత్తుకు గ్యారంటీ ప్రచారంలో ఎమ్మెల్యే గద్దె రామమోహన్



విజయవాడ తూర్పు (చైతన్యరథం): ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డికి పేదలు, బీసీలు, మైనార్టీలపై ఏమాత్రం చిత్తశుద్ధి లేదని, కేవలం సాక్షి పత్రిక వారు పంపిన సందేశాన్ని చదివి వినిపిస్తున్నాడని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామోమోహన్ అన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి వచ్చే ఎన్నికల్లో జగన్‌రెడ్డికి సరైన బుద్ధి చెప్పాలన్నారు. మంగళవారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 14వ డివిజన్ సరోజిని హాస్పటల్ రోడ్డులో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ హాజరై ప్రతి ఇంటికి వెళ్ళి జగన్మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను అడిగి తెల్సుకున్నారు. చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసే సంక్షేమ పథకాల గురించి కరపత్రాలను ప్రతి ఇంటిలో అందచేసి వివరించారు. పార్టీ నిరుపేద కార్యకర్త సూరవరపు కోటేశ్వరరావుకు జీవనోపాధి నిమిత్తం రూ.25 వేలు విలువ చేసే ఇస్త్రీబండిని అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్‌రెడ్డి ప్రసంగం వింటుంటే చాలా విడ్డూరంగా ఉందన్నారు. తాడేపల్లిలోని ముఖ్యమంత్రి ఇంటి నుంచి ఏడు కిలో మీటర్ల దూరానికి హెలికాప్టర్లో వెళ్ళి కార్యక్రమంలో పాల్గొన్న తాను పేదవాడినని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. పేదలు, ధనికులకు మధ్య వచ్చే ఎన్నికల్లో యుద్ధం అని జగన్మోహన్‌రెడ్డి చెబుతున్నాడన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో కెల్లా ధనిక ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పార్టీ అధ్యక్షులు నర్రా కిషోర్, గరికిపాటి శ్రీనివాస్ (బద్రి), రాధారపు యల్లబాబు, చెరుకూరి సాంబయ్య, కర్నా కోటేశ్వరరావు, నూతలపాటి సాంబశివరావు, ఊకోటి శేషగిరి, సుంకర వెంకన్న, కైలా రమేష్, దోనేపూడి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఓటరు సవరణ పై అప్రమత్తంగా ఉండాలి
## శ్రేణులకు టీడీపీ నేత చదలవాడ అరవింద బాబు సూచన



నరసరావుపేట (చైతన్యరథం): ఓటరు జాబితాలోని ఓటర్ల పరిశీలన ప్రక్రియలో టీడీపీ బూత లెవల్ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ చదలవాడ అరవిందబాబు పేర్కొన్నారు .నరసరావుపేట పట్టణంలో స్థానిక తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఓటరు సవరణపై పట్టణ క్లస్టర్ యూనిట్ ఇన్చార్జులు, బూత్ లెవెల్ ఏజెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... టీడీపీ సానుభూతిపరుల ఓట్లు తొలగించి, మరోసారి అధికారంలోకి రావాలని వైసీపీ నాయకులు చూస్తున్నారన్నారు. టీడీపీ బూత్ లెవల్ ఏజెంట్లు కూడా ఇంటింటికి వెళ్లి పరిశీలన చేయాలని ఆయన సూచించారు. ఓటరు వెరిఫికేషన కార్యక్రమంలో ఎక్కడైనా వార్డు, గ్రామ వలంటీర్లు పాల్గొంటే ఫోటోలు, వీడియోలు తీసుకుని సంబంధిత అధికారికి ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ముఖ్య నాయకులు, వార్డు అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్, యూనిట్ ఇన్ ఛార్జ్, బూత్ ఇన్ ఛార్జ్ లు పాల్గొన్నారు.

ఎన్నికల్లో టీడీపీ గెలుపే లక్ష్యంగా..
# యూఎస్‌ఏలో మన్నవ విస్తృత పర్యటన

- బలోపేతానికి ఎన్‌ఆర్‌ఐల మద్దతు కూడగడుతున్న యువనేత
- వరస సమీక్షా సమావేశాల ద్వారా ప్రత్యేక అవగాహన సదస్సులు



అమెరికా / గుంటూరు (చైతన్యరథం): 2024 ఎన్నికల్లో టీడీపీ గెలుపే లక్ష్యంగా... పార్టీ బలోపేతానికి ఎన్‌ఆర్‌ఐల మద్దతు కూడగట్టేందుకు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, ఎన్టీఆర్ ట్రస్ట్ డైరెక్టర్, నాట్స్ మాజీ అధ్యక్షుడు మన్నవ మోహనకృష్ణ ఇటీవల అమెరికాలో విస్తృతంగా పర్యటించారు. అమెరికాలో తెలుగువారు నివసిస్తున్నప్రాంతాల్లో పెద్దఎత్తున అవగాహన సదస్సులు, ఆత్మీయ సమావేశాలు నిర్వహించి పార్టీ పటిష్టతకు తీసుకోవాల్సిన అంశాలు, ఎన్నికల్లో ఎన్‌ఆర్‌ఐలు పార్టీకి అందించాల్సిన సహకారంపై ప్రధానంగా చర్చించారు. సార్వత్రిక ఎన్నికల వేళ ఎన్‌ఆర్‌ఐలు స్వరాష్ట్రానికి వచ్చి ఓటింగ్‌లో పాల్గొనేలా... ఓటింగ్ శాతం పెంపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో ఇటీవల న్యూజెర్సీలో మన్నవ అధ్వర్యంలో టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారకరామారావు శతజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైసీపీ రెబల్ ఎంపీ రఘురామ కృష్ణంరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలనకు చరమగీతం పాడాల్సిన అవసరం ఉందన్నారు. వైసీపీ పాలనలో రాజ్యాంగ వ్యవస్థలు ఏవిధంగా భ్రష్టు పడుతున్నాయో రఘురామకృష్ణమరాజు ఎన్‌ఆర్‌ఐలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాజ్యసభ సభ్యులు కనకమేదల రవీంద్రకుమార్, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు టి.డి జనార్దన్ తదితరులు పాల్గొని ప్రత్యేకంగా చర్చించారు. మరో కార్యక్రమంలో టీడీపీ యువనేతలైన విశాఖపట్నం పార్లమెంట్ ఇన్‌ఛార్జ్ మతుకుమిల్లి భరత్, ధర్మవరం నియోజవర్గ ఇన్‌ఛార్జ్ పరిటాల శ్రీరామ్‌లతో కలిసి మన్నవ మోహనకృష్ణ పాల్గొని అవగాహన సదస్సు నిర్వహించారు. తెలుగుదేశం పార్టీలో యువతకు లభిస్తున్న ప్రోత్సాహం, చంద్రబాబు హయాంలో ఐటీ రంగాలకు కల్పించిన ప్రాధాన్యత, చంద్రన్నతోనే రాష్ట్రాభి వృద్ధి సాధ్యం, 2024 ఎన్నికల్లో యువత ప్రాముఖ్య త



తదితర అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. టీడీపీ యువనేత మోహనకృష్ణ అధ్వర్యంలో నిర్వహించిన ఆయా కార్యక్రమాల్లో విజయవాడ టీడీపీ సెంట్రల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొని వచ్చే ఎన్నికల్లో ఎన్‌ఆర్‌ఐల సహకారాన్ని కోరారు.

మింగ మెతుకు లేదు...
# మీసాలకి సంపంగి నూనె అన్నట్లుగా జగన్ రెడ్డి తీరు



- అతి తక్కువ దూరానికే హెలికాప్టర్ ఎక్కిన వ్యక్తిగా రికార్డులకు ఎక్కిన జగన్...
- పత్రికా సమావేశంలో మండిపడ్డ మాజీ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్

గుంటూరు (చైతన్యరథం): రాజధాని అమరావతి ప్రాంతంలో ఇళ్ల శంకుస్థాపనకు అతి తక్కువ దూరానికే హెలికాప్టర్ వినిగియోగించిన వ్యక్తిగా జగన్... గిన్నిస్‌బుక్ రికార్డులకు ఎక్కదాని, 15కీ.మీల దూరానికే హెలికాప్టర్‌లో ప్రయాణించడం చూస్తుంటే మింగ మెతుకు లేదు... మీసాలకి సంపంగి నూనె అనే సామెత తమకు గుర్తుకు వస్తోందని గుంటూరు జిల్లా టీడీపీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ ఎద్దేవా చేశారు. జగన్‌రెడ్డి పేదలకు రాజధానిలో అవకాశం కల్పించానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అమరావతి అభివృద్ధికి నాలుగు వేల ఎకరాలు అసైన్డ్ భూములు ఇచ్చిన రైతుల ప్రయోజనాలు మీకు గుర్తు రాకపోవడం బాధాకరమన్నారు. సెంటు పట్టాల పేరుతో ముఖ్యమంత్రి చేస్తున్న హడావిడి గ్లోబెల్స్ ను మించిపోయిందని, కోర్టు ఆదేశాలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టడం భావ్యం కాదన్నారు. అమరావతి సభలో మంత్రి జోగి రమేష్ సభ్యతా, సంస్కారం మరిచి జగన్ రెడ్డి బానిసలా మాట్లాడటం అత్యంత జుగుప్సకరంగా ఉందన్నారు. పేదలపై అంతటి ప్రేమ జగన్ రెడ్డికి ఉంటే ఇడుపులపాయలో వైఎస్ కుటుంబం దోచుకున్న దళితుల ఎసైన్డ్ భూములను పేదలకు పంపిణీ చేయాలన్నారు. టీడీపీ హయాంలో నిర్మించిన టిడ్కో ఇళ్లపై, జగన్ ఇస్తున్న సెంటు పట్టాలపై బహిరంగ చర్చకు రావాలని తెనాలి శ్రావణ్ కుమార్ సవాల్ విసిరారు. రాజధాని ఎడారని, స్మశానమని పదే పదే ఆరోపణలు చేసిన వైసీపీ నాయకులు, మంత్రులు నేడు అదే అమరావతిలో పేదలకు సెంటు పట్టాలు ఇవ్వడం రాజకీయ దురద్దేశం కాదా? టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాసరి రాజామాస్టారు వ్యాఖ్యానించారు. పేదలకు టీడీపీ హయాంలో నిర్మించిన టిడ్కో గృహాలను వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కంచర్ల శివరామయ్య, గుంటుపల్లి మధుసూధనరావు, నాయుడు ఓంకార్, బొబ్బిలి రామారావు, తలశిల ప్రసన్న కుమార్, షేక్ జానీ బేగం, తలతోటి సురేంద్ర, యడ్లపల్లి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

అమరావతిలో
## జగన్‌కు తిరిగే పరిస్థితి లేదు

- మాజీ మంత్రి దేవినేని ఉమా



విజయవాడ (చైతన్యరథం): ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అమరావతి ప్రాంతంలో తిరిగే పరిస్థితి లేదని మాజీమంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 'జై అమరావతి, సేవ్ అమరావతి' నినాదంతో హైదరాబాద్ నుంచి ఏపీలోని అమరావతికి పాదయాత్ర చేపట్టిన అమరావతి పరిరక్షణ సంఘం అధ్యక్షుడు కొలికపూడి శ్రీనివాసరావుకు మద్దతు పలికి రెండవ రోజు తుమ్మలపాలెం, గుంటుపల్లి, గొల్లపూడి, విజయవాడ అమ్మవారి గుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ఉండవల్లి సెంటర్ వరకు పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రాష్ట్ర రాజధాని అమరావతికి, ఆనాడు ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా జగన్ రెడ్డి మద్దతు తెలిపాడు. చంద్రబాబు నాయుడు కట్టిన శాసనసభలోనే శాసనాలు చేస్తున్నాడని, ఇవాళ ఆంధ్ర రాష్ట్ర రాజధాని మార్చటానికి దుర్మార్గంగా, ఏకపక్షంగా పేదవాళ్ళ కట్టిన ఇల్లు ఇవ్వకుండా జగన్ రెడ్డి దుర్మార్గమైన రాజకీయాలు చేస్తున్నాడు. ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టేలా రాజకీయాలు చేస్తున్నాడని ఆరోపించారు.

# జయహో బీసీ సదస్సును జయప్రదం చేయండి

- బీసీల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం : నూకసాని బాలాజీ



ఒంగోలు (చైతన్యరథం): ఈ నేల 27వ తేదీన యువగళం పాదయాత్రలో భాగంగా మధ్యాహ్నం 3 గంటలకు ఒంగోలు లోని ఏ1 కన్వెన్షన్ ఎదురుగా జరగనున్న జయహో బీసీ సదస్సు కార్యక్రమాన్ని ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని బీసీలు అత్యధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని తెలుగుదేశం పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు, జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ కోరారు. జిల్లా టీడీపీ కార్యాలయంలో జిల్లా బీసీసెల్ అధ్యక్షులు నందికనుమ బ్రహ్మయ్య అధ్యక్షతన జరిగిన బీసీ సన్నాహక సమావేశంలో నూకసాని బాలాజీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ... యువగళం రథసారథి నారా లోకేష్ చేపట్టబోయే జయహో బీసీ సదస్సును విజయవంతం చేయాలన్నారు. బడుగు బలహీనర్గాలకు అభివృద్ధి, సంక్షేమం తెలుగుదేశంపార్టీతోనే సాధ్యమని నూకసాని వ్యాఖ్యానించారు. టీడీపీ 35% బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తే వైసీపీ 24% కుదించి మోసం చేసిందన్నారు. వైసీపీ ప్రభుత్వం బీసీల ద్రోహి అని నూకసాని ఘాటుగా విమర్శించారు. టీడీపీ బీసీల కోసం నిరంతరాయంగా సంక్షేమ కార్యక్రమలను ఏర్పాటు చేస్తే, వైసీపీ మాటలే గానీ చేతల రూపంలో ఎటువంటి ప్రయోజనం చేయలేదన్నారు.

## బీఆర్ఎస్ ఎంపీ బీబీ పాటిల్‌కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ



న్యూఢిల్లీ: బీఆర్ఎస్ ఎంపీ బీబీ పాటిల్‌కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. అనర్హత పిటిషన్ విచారణపై బీఆర్ఎస్ ఎంపీకి ఊరట లభించలేదు. అనర్హత పిటిషన్‌పై హైకోర్టులోనే తేల్చుకోవాలని స్పష్టం చేస్తూ బీబీ పాటిల్ వేసిన పిటిషన్‌ను సుప్రీం తోసిపుచ్చింది. 2019 ఎన్నికల్లో జహీరాబాద్ లోక్‌సభ స్థానం నుంచి బీఆర్ఎస్ ఎంపీగా బీబీ పాటిల్ గెలుపొందారు. అయితే నిబంధనల ఉల్లంఘనకు పాల్పడినందున బీబీ పాటిల్ ఎంపిక చెల్ల దంటూ కె.మదనమోహన్‌రావు అనే వ్యక్తి తెలంగాణ హై కోర్టు లో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై రోజు వారీ విచారణకు హైకోర్టు ఆదేశించింది. అయితే హై కోర్టు ఆదేశాలను బీబీ పాటిల్ సుప్రీంలో సవాలు చేశారు. బీఆర్ఎస్ ఎంపీ పిటిషన్ మంగళవారం సుప్రీంకోర్టులో విచారణకు రాగా బీబీ పాటిల్ వాదనల్లో మెరిట్స్ లేవంటూ పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది.

## మణిపూర్‌లో ఇంటర్నెట్ పాక్షిక పునరుద్ధరణ



న్యూఢిల్లీ: జాతి హింసతో అల్లకల్లోలంగా మారిన మణిపూర్‌లో రెండు నెలల తరువాత మంగళవారం ఇంటర్నెట్‌ను పాక్షికంగా పునరుద్ధరించారు. మొబైల్ ఫోన్లలో ఇంటర్నెట్ నిషేధం మాత్రం కొనసాగుతుందని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. స్థిరమైన ఐపీ కనెక్షన్ ఉన్నవారు మాత్రమే పరిమితంగా ఇంటర్నెట్‌ను వాడగలరు. మణిపూర్‌లో మెయిటీ, కుకీ తెగల మధ్య జాతి ఘర్షణలతో రెండు నెలల క్రితం రాష్ట్రంలో ఇంటర్నెట్‌ను నిషేధించారు. స్టాటిక్ ఐపీ తప్ప మరే ఇతర కనెక్షన్ అనుమతించరు. ఇతర రకాల కనెక్షన్‌లను ఉపయోగించి ఎవరైనా చందాదారులు కనిపిస్తే సర్వీస్ ప్రొవైడర్ బాధ్యత వహించాల్సి ఉంటుందని ప్రభుత్వం పేర్కొంది. మొబైల్ ఇంటర్నెట్‌పై నిషేధాన్ని మాత్రం యథా విధిగా కొనసాగిస్తున్నట్టు తెలిపింది. ఇక సోషల్ మీడియా వినియోగానికి కూడా అవకాశం ఇవ్వడంలేదని స్పష్టం చేసింది. బ్రాడ్‌బ్యాండ్ మినహా ఇతర రకాల కనెక్షన్ల ద్వారా ఇంటర్నెట్ వాడుతున్నారని గుర్తిస్తే సర్వీస్ ప్రొవైడర్ బాధ్యత వహించాల్సి ఉంటుందని ప్రభుత్వం హెచ్చరించింది. ఇక వైఫై హాట్ స్పాట్‌లకు కూడా అనుమతి లేదు.

## ఉత్తరాంధ్రను ఆనుకుని అల్పపీడనం

- నేటికి వాయుగుండంగా మారే అవకాశం
- ఏపీకి మూడ్రోజులు, తెలంగాణకు నాలుగు రోజుల వర్షసూచన

అమరావతి/హైదరాబాద్ : తాజా వాతావరణ పరిస్థితులపై భారత వాతావరణ సంస్థ (ఐఎండీ) మంగళవారం బులెటిన్ విడుదల చేసింది. ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా తీరాలను అనుకుని పశ్చిమ మధ్య, వాయవ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం క్రమంగా బలపడుతోందని ఐఎండీ వెల్లడించింది. ఇది రాగల 24 గంటల్లో వాయుగుండంగా మారుతుందని తెలిపింది. రాగల రెండు, మూడు రోజుల్లో ఉత్తర దిశ వైపు కదిలే అవకాశాలు ఉన్నాయని పేర్కొంది. మారిన వాతారణ పరిస్థితుల నేపథ్యంలో ఐఎండీ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, యానాం ప్రాంతాలకు తాజా అలర్ట్ జారీ చేసింది. 27వ తేదీ వరకు కోస్తాంధ్ర, రాయలసీమ, యానాం ప్రాంతాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. తెలంగాణలో మంగళవారం నుంచి 28వ తేదీ వరకు భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు న్నాయని వివరించింది. రాయలసీమలో కొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడొచ్చని ఐఎండీ అంచనా వేసింది.

## మీరెలా పిలిచినా సరే...



న్యూఢిల్లీ: ఇండియా కూటమి గురించి ప్రధాని నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ తీవ్రంగా స్పందించారు. ప్రధాని తమను ఎలా పిలిచినా ఫరవా లేదని తాము మాత్రం జాతుల వైరంతో కుదేలైన మణిపూర్‌కు స్వస్థత చేకూర్చేందుకు, అక్కడి ప్రజల కన్నీళ్లు తుడిచేందుకు తమ ప్రయత్నాలు విరమించబోమన్నారు. మేము అక్కడి ప్రజలందరికీ ప్రేమ, శాంతిని తిరిగి తెస్తామన్నారు. భారతీయ ఆత్మను మణిపూర్‌లో పునరుద్ధస్తామన్నారు. ఏదైనా సాయం కావాలంటే తమతో మాట్లాడవచ్చన్నారు. మోదీజీ...మీరు మమ్మల్ని ఏవిధంగానైనా పిలవండి... ఉయ్ ఆర్ ఇండియా అంటూ రాహుల్ ట్వీట్ చేశారు.

# మణిపూర్‌పై చర్చకు ప్రభుత్వం సిద్ధం

- ఉభయసభల వివక్ష నేతలకు కేంద్ర హోం మంత్రి అమిత్‌షా లేఖ -

న్యూఢిల్లీ: మణిపూర్ అంశంపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఉభయసభల విపక్ష నేతలకు లేఖ రాసినట్టు కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా తెలిపారు. మంగళవారం లోక్‌సభలో ఈ విషయాన్ని ఆయన ప్రస్తావిస్తూ, చర్చకు సహకరించేందుకు విపక్షాలు సముఖంగా లేవన్నారు. వారికి దళితులపై కానీ, మహిళల సంక్షేమంపై కానీ ఏమాత్రం ఆసక్తి లేదని విమర్శించారు. అయినప్పటికీ మరోసారి తాను మణిపూర్‌పై సమగ్ర చర్చకు సిద్ధమంటూ ఉభయసభల ప్రతిపక్ష నేతలకు లేఖ రాశానని చెప్పారు. చర్చ విషయంలో ప్రభుత్వానికి ఎలాంటి భయం లేదని, చర్చలో ఎవరు పాల్గొన్నా స్వాగతిస్తామని అన్నారు. లోక్‌సభలో విపక్ష నేత అధీర్ రంజన్ చౌదరి, రాజ్యసభలో విపక్ష నేత మల్లికార్జున్ ఖర్గేకు రాసిన



లేఖలను ట్విట్టర్‌లో అమిత్‌షా షేర్ చేశారు. మణిపూర్ అంశంపై చర్చ సజావుగా జరిగేందుకు పార్టీలకు అతీతంగా అందరూ సహకరించాలని ఆ ట్వీట్‌లో కోరారు.

మణిపూర్ హింసపై పార్లమెంటు లో ప్రధాన మంత్రి మాట్లాడాలని పట్టుబడుతున్న విపక్ష పార్టీలు ఇదే విషయమై మోదీపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతున్నారనే వార్తల నేపథ్యంలో విపక్ష నేతలకు అమిత్‌షా లేఖలు రాయడం ప్రాధాన్యత సంతరించుకుంది. అంతకు ముందు ఉదయం సభ సమావేశమైన వెంటనే మణిపూర్ అంశంపై ప్రతిపక్షాల నిరసనల మధ్య సభను 12 గంటల వరకు వాయిదా వేశారు. తిరిగి సమావేశమైన తరు వాత కూడా పరిస్థితుల్లో మార్పు లేకపోవటం తో తొలుత 2 గంటల వరకు, తరువాత బుధవారానికి లోక్‌సభను వాయిదా వేశారు. అటు రాజ్యసభ కూడా పలుమార్లు వాయిదాల అనంతరం బుధవా రానికి వాయిదా పడింది. ఈ గందరగోళ పరిస్థి తుల మధ్యే మూడు బిల్లులను ప్రభుత్వం ఆమోదింపచేసుకుంది.

## మోదీ సర్కారుపై అవిశ్వాస తీర్మానం?

- విపక్షాల కూటమి ఇండియా నిర్ణయం



న్యూఢిల్లీ: ప్రతిపక్ష పార్టీల కూటమి ఇండియా కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యం లోని కేంద్ర ప్రభుత్వంపై లోక్‌సభలో అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని ఇండియా నిర్ణయించినట్టు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. తీర్మానం సిద్ధమయిందని, దీనిని బుధవారం లోక్‌సభలో ప్రవేశపెడతారని ఆ వర్గాలు తెలిపాయి.

మణిపూర్ హింసపై ప్రధాని నరేంద్ర మోదీ పార్లమెంట్‌లో ప్రసంగించాలనే డిమాండ్ లక్ష్యంగా ప్రతిపక్షాలు ఈ నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. అంతకు ముందు రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే ఛాంబర్‌లో జరిగిన ఇండియా కూటమి సమావేశలో కేంద్రంపై ఒత్తిడి తెచ్చే మార్గాలపై చర్చించారు. అవిశ్వాస తీర్మానం ద్వారా మణిపూర్ హింస సహా అనేక కీలక అంశాలపై చర్చ జరిగే అవకాశం ఉందని విపక్ష నేతలు భావిస్తున్నారు.

## పేరులో ఇండియా ఉంటే సరిపోతుందా?

- విపక్షాల కూటమిపై మోదీ సంచలన వ్యాఖ్యలు



న్యూఢిల్లీ: విపక్షాల కూటమి పేరులో ఇండియా అని ఉంటే సరిపోతుందా అని ప్రధాని నరేంద్ర మోదీ విమర్శించారు. ఇలాంటి దశ, దిశ లేని ప్రతిపక్షాలను తాను ఇంత వరకు చూడలేదన్నారు. పార్లమెంటు లైబ్రరీ భవనంలో బీజేపీ పార్లమెంటరీ పార్టీ సమావేశం మంగళవారం జరిగింది. సమావేశానికి ప్రధాని మోదీ చేరుకోగానే నేతలంతా చప్పట్లతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. విపక్షాల ఇండియా కూటమిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇండియా అని పేరు పెట్టుకొన్నంత మాత్రాన... ప్రతిపక్షాల తీరు మారుతుందా..? అని ప్రశ్నించారు. గతంలో ఈస్ట్ ఇండియా కంపెనీ, ఇండియన్ ముజాహిదీన్ వంటి వాటి పేర్లలో కూడా ఇండియా ఉందన్నారు.

ఆఖరికి పీఎఫ్ఐ వంటి ఉగ్ర సంస్థల పేరులో కూడా ఇండియా ఉందన్నారు. ఇప్పటివరకు ఇలాంటి దిశ, దశ లేని ప్రతిపక్షాన్ని చూడలేదన్నారు. కాగా.. ఈ సమావేశంలో మణిపూర్ హింస నేపథ్యంలో విపక్షాల ఆందోళన, పార్లమెంటులో అనుసరించాల్సిన వ్యూహాలపై బీజేపీ పార్లమెంటరీ పార్టీ చర్చించింది.

## కొత్తగూడెం బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఎన్నిక చెల్లదు

- తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు -

హైదరాబాద్: కొత్తగూడెం బీఆర్ఎస్ ఎమ్మెల్యే వనమా వేంకటేశ్వరరావు ఎన్నిక చెల్లదంటూ తెలంగాణ హైకోర్టు మంగళవారం సంచలన తీర్పు వెలువరించింది. 2018లో జరిగిన ఎన్నికల్లో రెండో స్థానంలో నిలిచిన జలగం వెంకట్రావును ఎమ్మెల్యేగా కోర్టు ప్రకటించింది. జలగం వెంక ట్రావు కూడా బీఆర్ఎస్ నేత కావడం గమనార్హం. 2018 ఎన్నికల్లో వనమా వెంకటేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ తరపున గెలిచారు. బీఆర్ఎస్ తరపున జలగం వెంకట్రావు పోటీ చేసి ఓటమి పాలయ్యారు. గెలిచిన అనంతరం వనమా బీఆర్ఎస్‌లో చేరారు. కొత్తగూడెం ఎమ్మెల్యేగా వనమా వెంకటేశ్వర రావు గెలుపును సవాల్ చేస్తూ జలగం వెంకట్రావు 2018లో హైకోర్టును ఆశ్రయించారు. ఎన్నికల అఫిడవిట్‌లో తప్పుడు నివేదిక సమర్పించారని జలగం ఫిర్యాదులో పేర్కొన్నారు. సమగ్ర విచారణ అనంతరం వనమా వెంకటేశ్వరరావు ఎన్నిక చెల్లదంటూ న్యాయస్థానం తీర్పునిచ్చింది. సమీప అభ్యర్థిగా జలగం వెంకట్రావును కోర్టు విజేతగా ప్రకటించింది. తప్పుడు అఫిడవిట్ సమర్పించినందుకు గాను వనమాకు రూ.5 లక్షల జరిమానా విధించడంతో పాటు 2018 నుంచి ఇప్పటి వరకు ఎమ్మెల్యేగా అర్హుడు కాదంటూ హైకోర్టు సంచలన తీర్పు నిచ్చింది.

**మంత్రి శ్రీనివాస్ గౌడ్‌కు చుక్కెదురు**



మంత్రి శ్రీనివాస్ గౌడ్‌కు తెలంగాణ హైకోర్టులో చుక్కెదురైంది. తన ఎన్నిక చెల్లదంటూ దాఖలైన పిటిషన్‌ను కొట్టివేయాలంటూ శ్రీనివాస్‌గౌడ్ కోర్టును అభ్యర్థించారు. అయితే మంత్రి వేసిన పిటిషన్‌ను హైకోర్టు మంగళవారం కొట్టివేసింది. మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఎన్నికల అఫిడవిట్‌లో తప్పుడు ధ్రువ పత్రాలు సమర్పించారంటూ మహబూబ్ నగర్‌కు చెందిన రాఘవేంద్ర రాజు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

శ్రీనివాస్ గౌడ్‌కు ఎమ్మెల్యేగా, మంత్రిగా కొనసాగే అర్హత లేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఆ పిటిషన్‌కు విచారణార్హత లేదని, దానిని కొట్టివేయాలని శ్రీనివాస్ గౌడ్ మరో పిటిషన్ వేశారు. దీనిపై ఇప్పటికే హైకోర్టులో ఇరుపక్షాల వాదనలు పూర్తవగా.. శ్రీనివాస్ గౌడ్ వేసిన పిటిషన్ కొట్టివేస్తూ న్యాయస్థానం నిర్ణయం వెలువరించింది. రాఘవేంద్ర రాజు వేసిన పిటిషన్‌ను హైకోర్టు ధర్మాసనం విచారణకు అనుమతించింది.

## కడప ఉక్కు ఫ్యాక్టరీ సాధ్యం కాదు

- లోక్‌సభలో స్పష్టం చేసిన కేంద్రం
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానందరాయ్



న్యూఢిల్లీ: కడప జిల్లాలో ఉక్కు కర్మాగారం సాంకేతికంగా, ఆర్థికంగా లాభదాయకం కాదని కేంద్రం స్పష్టం చేసింది. విభజన సమస్యలను ఆయా రాష్ట్ర ప్రభుత్వాలే పరిష్కరించుకోవచ్చని, తాము మధ్యవర్తిగా మాత్రమే వ్యవహరిస్తామని కేంద్ర హోం శాఖ మరోసారి స్పష్టం చేసింది. విభజన చట్టంలోని వివిధ అంశాలపై తెదేపా ఎంపీలు రామ్మోహన్ నాయుడు, కేశినేని నాని లోక్‌సభలో అడిగిన వివిధ ప్రశ్నలకు కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి నిత్యానందరాయ్ మంగళవారం లిఖితపూర్వకంగా జవాబిచ్చారు. మౌలిక వసతుల ప్రాజెక్టులు, కేంద్ర విద్యా సంస్థలు.. దీర్ఘకాలిక ప్రాజెక్టులని వెల్లడించారు. రూ.108 కోట్లతో సౌత్ కోస్ట్ రైల్వేజోన్ కార్యాలయం నిర్మిస్తామని, ఇందుకోసం 2082-24లో రూ.10కోట్లు కేటాయించా రని పేర్కొన్నారు. దుగరాజపట్నం పోర్టు ఏర్పాటు ప్రతిపాదన ఆచరణ సాధ్యం కాలేదన్నారు. సమీప పోర్టుల నుంచి ఉన్న తీవ్ర పోటీ వల్ల ఇది ఆచరణ సాధ్యం కాలేదన్నారు. దీనికి ప్రత్యామ్నాయంగా రామాయ పట్నం పోర్టును అభివృద్ధి చేయాలని ఏపీ ప్రభుత్వం సూచించింద న్నారు. రామాయపట్నం నాన్- మేజర్ పోర్టుగా ఇప్పటికే నోటిపై చేశారన్న కేంద్రం... రామాయపట్నం మైనర్ పోర్టును డీ-నోటిపై చేయాలని ఏపీకి చెప్పామని కేంద్రం వెల్లడించింది.

రామాయపట్నం వద్దంటే మేజర్‌పోర్టుకు మరో ప్రదేశం గుర్తించాలని కేంద్రం సూచించింది. వర్సిటీలు, పోలవరం, రాజధానికి రూ.21,154 కోట్లు ఇచ్చామని కేంద్రం స్పష్టం చేసింది. ఐఐటీకి రూ.10 కోట్లు, ఐసర్‌కురూ.1184 కోట్లు విడుదల చేశామని నివేదికలో పేర్కొంది. ఎయిమ్స్‌కు రూ.1819 కోట్లు, గిరిజన వర్సిటీకి రూ.24కోట్లు, వ్యవసాయ వర్సిటీకి రూ.185 కోట్లు, రాజధాని నిర్మాణానికి రూ.2,500 కోట్లు, పోలవరానికి రూ.1869 కోట్లు విడుదల చేశామని స్పష్టం చేసింది.

# ఇస్తాంబుల్‌లో అంతర్జాతీయత రక్షణ ఉత్పత్తుల ప్రదర్శన

**ఇస్తాంబుల్:** తుర్కియే రాజధాని ఇస్తాంబుల్‌లో 16వ అంతర్జాతీయ రక్షణ ఉత్పత్తుల ప్రదర్శన (ఇంటర్నేషనల్ డిఫెన్స్ ఇండస్ట్రీ ఫెయిర్) మంగళవారం అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ ప్రదర్శనలో పలు రక్షణ ఒప్పందాలు, సహకార ఒప్పందాలు కుదిరే అవకాశం ఉందని తుర్కియే డిఫెన్స్ ఇండస్ట్రీ ఏజెన్సీ అధిపతి హలుక్ గోర్గన్ తెలిపారు. ఈ ప్రదర్శన శుక్రవారం వరకు కొనసాగుతుంది. రక్షణ ఉత్పత్తుల పరంగా ప్రపంచ వ్యాప్తంగా జరిగే అతిపెద్ద ప్రదర్శనల్లో ఇది ఒకటి. భారీ



ట్యాంకర్లు, ఆయుధాలు, రాడార్లు, సోనార్లు, నౌకాదళ యుద్ధ సామగ్రి, విమానయాన వ్యవస్థలు, క్షిపణులు, లాజిస్టిక్ వాహనాలు, సరఫరా పరికరాలు, భద్రతా వ్యవస్థలతో సహా అనేక రకాల రక్షణ ఉత్పత్తులను ఇక్కడ ప్రదర్శిస్తారు. టర్కీ జాతీయ రక్షణ మంత్రిత్వ శాఖ ప్రకారం, 96 ఉన్నత స్థాయి ప్రతినిధి బృందాలు, 650 దేశీయ, 850 విదేశీ సంస్థలతో సహా 200 మంది ప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరవుతారని భావిస్తున్నారు.

## నేపాల్ వ్యవసాయ రంగానికి చైనా సాయం

**ఖాట్మండు:** వ్యవసాయ రంగానికి సంబంధించి నేపాల్‌కు 8మిలియన్ యువాన్ల సాయం అందజేస్తామని చైనా హామీ ఇచ్చింది. సోమవారం ఇక్కడ అధికార కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ చైనా (సీపీసీ) పొలిట్‌బ్యూరో సభ్యుడు యువాన్ జియాజున్, ప్రతినిధుల సభ స్పీకర్ దేవ్‌రాజ్ ఘిమిరే మధ్య జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. 26 మంది సభ్యుల ప్రతినిధి బృందానికి నాయకత్వం వహించిన యువాన్ మూడు రోజుల నేపాల్ పర్యటన కోసం ఆదివారం ఇక్కడకు వచ్చారు. దేశంలోని మొత్తం ఏడు ప్రావిన్సులలో వ్యవసాయ రంగాన్ని(ప్రోత్సహించేందుకు నేపాల్‌కు 8 మిలియన్ యువాన్ (NRs14.5 మిలియన్లు/INR9.16 కోట్లు) సహాయం అందజేస్తానని చైనా పర్యటనలో ఉన్న చైనా నాయకుడు యువాన్ హామీ ఇచ్చారని స్పీకర్ ఘిమిరే సన్నిహిత వర్గాలు మంగళవారం తెలిపాయి. ఘిమిరే సోమవారం చైనా నాయకుడిని కలిశారని, సమావేశంలో సహాయం ప్రకటించారని వారు తెలిపారు. యువాన్ స్పీకర్ ఘిమిరే, ఉప (ప్రధాన మంత్రి, హెూం మంత్రి నారాయణ్‌కాజీ శ్రేష్ట, CPN-UML ఛైర్మన్ KP శర్మ ఓలి తదితరులతో సమావేశమయ్యారు, పర్యటన సందర్భంగా రాష్ట్రపతి రామచంద్ర పౌడెల్‌ను కలిశారు. నేపాల్‌లోని వివిధ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులలో చైనా భారీగా పెట్టుబడులు పెడుతోంది.

## అల్జీరియా కార్చిచ్చులో 35 మంది మృతి



**అల్జీరియా:** అల్జీరియాలో చెలరేగుతున్న కార్చిచ్చులో 35 మంది మరణించారు. మృతుల్లో 10 మంది సైనికులు ఉన్నారు. వేసవిలో అధిక ఉష్ణోగ్రతలతో కూడిన అధిక వేగంతో కూడిన గాలుల కారణంగా దేశంలో అడవి మంటలు ఏర్పడాయని ప్రభుత్వం మంగళవారం తెలిపింది. రాజధాని అల్జీర్స్‌కు తూర్పున ఉన్న బెని క్షిలా రిసార్ట్ ప్రాంతం నుండి 1,500 మందిని ఖాళీ చేయించినట్లు పేర్కొంది. మొదట 15మంది మరణించినట్లు అంతర్గత మంత్రిత్వ శాఖ ప్రకటించింది. తరువాత మృతుల సంఖ్య పెరిగింది. ఈ ఘటనలో ప్రస్తుతం 49 మంది గాయపడ్డారని తెలిపింది. ఉత్తర ఆఫ్రికా దేశమైన అల్జీరియాలోని మొత్తం 16 ప్రాంతాలలో కార్చిచ్చులు చెలరేగాయి. బెజాయా, జిజెల్ ప్రాంతాల్లో అతిపెద్ద కార్చిచ్చులు అడవులను దహించేస్తున్నామి. ప్రస్తుతం దేశంలో 7,500 అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేయడంలో నిమగ్నమై ఉన్నారు. మంటలను ఆర్పేందుకు వైమానిక దళం కూడా రంగంలోకి దింపినట్లు అధికారులు తెలిపారు.

### జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా

# లండన్‌లో శారీ వాకథాన్

**లండన్:** వచ్చే నెలలో జరిగే భారత జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా బ్రిటన్‌కు చెందిన ఒక మహిళా సంస్థ సాంప్రదాయబద్ధంగా శారీ వాకథాన్ (చీరలు ధరించి నడక) నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. జాతీయ చేనేత దినోత్సవానికి ఒక రోజు ముందు ఆగస్ట్ 6న ఈ వాక్‌థాన్ సెంట్రల్ లండన్‌లోని ట్రఫాల్గర్ స్క్వేర్ ప్రారంభమై పార్లమెంట్ స్క్వేర్ దిశగా సాగుతుంది. భారతదేశంలోని వివిధ రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న సుమారు 500 మంది మహిళలు, రంగు రంగుల చీరలు ధరించి లండన్‌లోని ప్రసిద్ధ దర్శనీయ స్థలాల మీదుగా ప్రదర్శన నిర్వహించాలని భావిస్తున్నారు. నేటి ఆధునిక భారతీయ మహిళ తన ఇల్లు దాటి ప్రపంచాన్ని చుట్టేయాలనుకుంటోంది.. పవర్ డ్రెస్సింగ్ కోడ్‌లను పునర్నిర్వచించేలా చీరలోనే ఆమె అన్ని పనులనూ చేయగలుగుతోందని బ్రిటీష్ ఉమెన్ ఇన్ శారీస్ గ్రూప్‌నకు చెందిన డాక్టర్ దీప్తి జైన్ అన్నారు. బ్రిటీష్ ఉమెన్ ఇన్ శారీస్ అనేది సాధికార మహిళల సమూహం. చేనేత చీరలను ప్రదర్శించడంలో గర్వకారణంగా భావిస్తారు. భారత ప్రత్యేక సాంస్కృతిక సాంప్రదాయాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇది లాభాపేక్ష లేని సంస్థ. భారత జాతీయ వారసత్వాన్ని ప్రోత్సహించేలా పలు కార్యక్రమాలు నిర్వహిస్తుంటుంది. శారీ వాకథాన్‌తో చేనేత చీరల వెనుక ఉన్న శ్రమ, చేతిపని, కళాత్మకత గురించి ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఒక్కరికీ



చాటిచెపుతామని దీప్తి జైన్ అన్నారు.

గత సంవత్సరం జూన్‌లో ఇంగ్లండ్‌లోని బెర్క్‌షైర్‌లో జరిగిన రాయల్ ఆస్కాట్ గుర్రపు పందాల్లో లేడీస్ డే సందర్భంగా ఈ బృందం కలర్‌ఫుల్ చీరల ఈవెంట్‌ను నిర్వహించింది. భారత ఉపఖండం నుండి వందలాది మంది మహిళలు రంగురంగుల చీరలు ధరించి ఇందులో పాల్గొన్నారు.

# సింగపూర్‌లో 20 ఏళ్ల తరువాత మహిళకు ఉరిశిక్ష

**సింగపూర్:** సింగపూర్‌లో దాదాపు 20 ఏళ్ల తరువాత ఒక మహిళకు ఉరిశిక్ష అమలు చేస్తున్నారు. మొదటి మహిళతో సహా ఇద్దరు డ్రగ్స్ కేసులో ఇద్దరు దోషులను ఈ వారంలో ఉరితీయబోతున్నారని హక్కుల సంఘాలు మంగళవారం తెలిపాయి. దోషుల్లో ఒక మహిళ కూడా ఉంది. 50 గ్రాముల హెరాయిన్ అక్రమ రవాణాకు పాల్పడిన 56 ఏళ్ల వ్యక్తిని బుధవారం చాంగి జైలులో ఉరితీయబోతున్నట్లు స్థానిక హక్కుల సంస్థ టీజేసీ తెలిపింది. అదే విధంగా సరిదేవీ జమని (45) అనే మహిళా దోషిని కూడా శుక్రవారం ఉరి తీయనున్నారు. దాదాపు 30 గ్రాముల హెరాయిన్ అక్రమ రవాణా చేసినందుకు ఆమెకు 2018లో మరణశిక్ష విధించారు. సింగపూర్‌లో 2004లో డ్రగ్స్ అక్రమ రవాణా కేసులో క్షౌరశాల



నిర్వాహకురాలైన 36 ఏళ్ల యెన్ మే వోన్ తర్వాత ఉరిశిక్షను అమలు చేస్తున్న తొలి మహిళ జమని అవుతుందని టీజేసీ కార్యకర్త కోకిల అన్నామలై తెలిపారు. ఈ ఇద్దరు దోషులు సింగపూర్ వాసులని, వారి కుటుంబాలకు ఉరిశిక్ష అమలు తేదీలను ఖరారు చేస్తూ నోటీసులు అందాయని టీజేసీ తెలిపింది.

హత్య, కొన్ని రకాల కిడ్నాప్‌లతో సహా కొన్ని నేరాలకు సింగపూర్ మరణశిక్షను విధిస్తుంది. సింగపూర్‌లో కఠినమైన మాదకద్రవ్యాల వ్యతిరేక చట్టాలు అమల్లో ఉన్నాయి. 500 గ్రాముల కంటే ఎక్కువ గంజాయి, 15 గ్రాముల కన్నా ఎక్కువ హెరాయిన్‌ను రవాణా చేస్తే మరణశిక్ష విధిస్తారు. కోవిడ్ -19 మహమ్మారి సమయంలో రెండేళ్ల విరామం తరువాత ప్రభుత్వం ఉరిశిక్షలను తిరిగి ప్రారంభించినప్పటి నుండి ఇప్పటివరకు కనీసం 13 మందిని ఉరితీశారు.

# నమ్మకం పోయింది

### చైనాకు స్పష్టం చేసిన భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్

### ఇబ్బందికర పరిస్థితులను తొలగించేందుకు చర్యలు చేపట్టాలని సూచన

### దక్షిణాఫ్రికాలో చైనా అత్యున్నత దౌత్యవేత్త వాంగ్ యీతో భేటీ

**జొహెన్నెస్‌బర్గ్:** పక్కలో బల్లెంలా ఉన్న పొరుగు దేశం చైనాతో భారతదేశం సంబంధాలపై జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ కీలక వ్యాఖ్యలు చేశారు. 2020లో వాస్తవాధీన రేఖ (ఎల్ఏసీ) వెంబడి చోటుచేసుకొన్న పరిణామాల కారణంగా భారత్-చైనా మధ్య వ్యూహాత్మక, ప్రజా, రాజకీయ సంబంధాలు దారుణంగా దెబ్బతిన్నాయని చెప్పారు. ఇరు దేశాల మధ్య విశ్వాసం కనుమరుగైందని అన్నారు. దక్షిణాఫ్రికాలోని జొహెన్నెస్‌బర్గ్‌లో జరుగుతున్న బ్రిక్స్ సమావేశానికి వచ్చిన అజిత్ దోవల్.. చైనా అత్యున్నత దౌత్యవేత్త వాంగ్ యీతో ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించారు. ఇరుదేశాల మధ్య ఇబ్బందికర పరిస్థితులను తొలగించేందుకు చర్యలు నిరంతరం కొనసాగుతూనే ఉండాలని అజిత్ దోవల్ సూచించారు. సరిహద్దు సమస్యపై చర్చించేందుకు ప్రత్యేక ప్రతినిధులుగా చైనా తరపున వాంగ్ యీ, భారత్ తరపున అజిత్ దోవల్ వ్యవహరిస్తున్నారు.



చైనా ప్రతినిధి వాంగ్‌యీ మాట్లాడుతూ.. ఇరు దేశాలు పరస్పరం వ్యూహాత్మక విశ్వాసాన్ని పెంచుకుని.. సహకారంపై దృష్టి పెట్టి అడ్డంకులను దాటాలని పిలుపునిచ్చారు. ఇరు దేశాల మధ్య సంబంధాలను పూర్వ స్థితికి తీసుకురావాలని ఆకాంక్షించారు. చైనా ఎప్పుడూ ఆధిపత్య ధోరణి ప్రదర్శించబోదని.. భారత్ సహా ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాలతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉందని వెల్లడించారు. ఇక సైబర్ భద్రతపై సమష్టిగా కలిసి పనిచేయాలని మిత్రదేశాలకు బ్రిక్స్ సమావేశంలో అజిత్ దోవల్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బ్రెజిల్, రష్యా, భారత్, చైనా, దక్షిణాఫ్రికా దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు




# నవ రత్నాలు నవ మోసాలు-2

(మ్యానిఫెస్టోలో 97.5% హామీలు అమలు కాలేదు)

## జలయజ్ఞం

| హామీ | అమలు |
| --- | --- |
| అన్ని ప్రాజెక్టులు పూర్తి చేస్తాం | గత నాలుగేళ్లలో ఒక్క సాగునీటి ప్రాజెక్టును కూడా పూర్తి చేయలేదు. చివరకు అన్నమయ్య ప్రాజెక్టు గేట్ల మరమ్మతులు చేయక 80 మందిని చంపేసారు |
| పోలవరం యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తాం | టీడీపీ ప్రభుత్వం 72% పనులు పూర్తి చేస్తే, గత నాలుగేళ్లలో 3% కూడా చేయలేదు. గైడ్ బండ్ కుంగడం, డయాఫ్రం వాల్ దెబ్బతినడం, కాఫర్ డ్యాం సీపేజ్‌లతో పోలవరాన్ని నాశనం చేసాడు |
| వెలిగొండ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తాం | 80% వెలిగొండ పనులను తెలుగుదేశం ప్రభుత్వం పూర్తి చేసినా ఈ నాలుగేళ్లలో వెలుగు చూడని ఈ ప్రాజెక్టు. |
| రక్షిత మంచినీరు, సాగునీటి కల నిజం చేస్తాం | ఈ నాలుగేళ్లలో ఒక్క గ్రామానికి కూడా పూర్తి స్థాయిలో రక్షిత మంచినీటి సరఫరా జరగలేదు. కేంద్రం చేపట్టిన ఇంటింటికీ కుళాయి పథకానికి రాష్ట్ర వాటా కూడా జగన్ రెడ్డి చెల్లించకపోవడంతో ఈ పథకం అమలులో అథమ స్థాయిలో రాష్ట్రం. |